بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ  نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ  وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 19

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక

బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian

TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

08 షవ్వాల్ 1437 హి.ఖ, 14 వఫా 1395, హి.శ, 14 జూలై 2016

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మువిునీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**అల్లాహ్ తాలా వాక్కు ఒక గట్టి శక్తి కలిగియుండును. ఒక లోహపు శిల వలె హృదయములో నాటుకపోవును. హృదయముపై ఒక పవిత్ర ప్రభావమును చూపును. హృదయమును తన వైపు ఆకర్షించును. ఎవరిపై అవతరించునో అతన్ని వీర పురుషునిగా చేయును.**

**ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"అల్లాహ్ తఆలా వాక్కులు ఒక ప్రత్యేక శుభము, వైభవము, ఆనందమును కలిగియుండును. అల్లాహ్ తఆలా సర్వ శ్రవణ సమర్ధుడు, సర్వజ్ఞుడు, పరమకారుణ్యమూర్తి అయినందున తన నిష్ఠాపరుడు, సచ్చీలుడు, విశ్వసనీయ దాసులకు వారి విన్నపముల సమాధానమిచ్చును. ఈ ప్రశ్నోత్తరాలు కొన్ని గంటల వరకు కొనసాగవచ్చును. దాసుడు అతి వినయముతో ఒక ప్రశ్న అడిగినప్పుడు, కొంత సమయము తరువాత కునుకు వచ్చును. ఆ కునుకు తెర వెనుక అతనికి సమాధానము లభించును. అనంతరం దాసుడు మరేదైనా ప్రశ్న అడిగినచో చూస్తుండగానే అతన్ని మరో కునుకు ఆవహించును. ఇదే తరహాలో తెర చాటున సమాధానము లభించును. అల్లాహ్ తఆలా ఎంత దయాళువు, పరమకారుణ్యమూర్తి, సహనశీలుడనగా దాసుడు వెయ్యి సార్లు అడిగినా సమాధానము లభించును.

కాని అల్లాహ్ తఆలా స్వయంభువుడు, వివేకము, సందర్భమును దృష్టి యందుంచుకొనును. కనుక కొన్ని ప్రశ్నలకు సమాధానమును బహిర్గతము చేయడు. ఈ సమాధానములు అల్లాహ్ తఆలా తరపుననా లేక షైతాన్ తరపుననా అని ఎలా తెలియునని అడిగినచో దీనికి మేమిప్పుడే సమాధానము తెలిపితిమి.

ఇదియే కాక షైతాన్ మూగవాడు, తన మాటలలో సాహత్యము, వేగము కలిగియుండడు. కేవలం ఒక దుర్వాసన రీతిలో ఒకట్రెండు వాక్యములను హృదయములో వేయును. ఆనందమయ, వైభవమైన వాక్యము మాట్లాడే లేదా కొన్ని గంటల వరకు తన మాటలను కొనసాగించే అనుగ్రహము ఆది నుండి అతనికి ఇవ్వబడలేదు. అతడు చెవిటివాడు కూడ. ప్రతి ప్రశ్నకు సమాధానము ఇవ్వలేడు. ☆ అతని స్వరము కూడ బొంగుపోయినది. వైభవ, గట్టి శబ్దముతో మాట్లాడలేడు. కొజ్జాల వలె అతని ధ్వని కొద్దిగా యున్నది. ఈ లక్షణములతోనే షైతాన్ వాణిని గుర్తుపట్టగలరు. కాని అల్లాహ్ తఆలా మూగవాని, చెవిటి వాని, బలహీనుని వలె లేడు. అతడు వినును తప్పక సమాధానమిచ్చును. అతని వాక్కులో వైభవము, గొప్పదనము, గట్టి ధ్వని యుండును. వాక్కు ప్రభావశీలి, ఆనందకరంగా యుండును. కాని షైతాన్ వాక్కు చిన్నగా, స్త్రీల వలె, అనుమానాస్పదంగా యుండును. అందులో వైభవము, గొప్పదనము, గట్టి ధ్వని యుండదు. అది సుదీర్ఘ సమయము వరకు కూడ కొనసాగదు. అనగా త్వరగా అలసిపోవును. దానిలో బలహీనత, పికితిదనము కనిపించును. కాని అల్లాహ్ తఆలా వాక్కు అలసటకు గురికాదు. అన్ని రకాల శక్తి కలగియుండును. పెద్ద పెద్ద పరోక్ష విషయములు, అధికార వాగ్దానములు కలిగియుండును. దైవ వైభవము, గొప్పదనము, పవిత్రత సుగంధము దాని నుండి వచ్చును. షైతాన్ వాక్కులో ఈ ప్రత్యేకత యుండదు. అల్లాహ్ తాలా వాక్కు ఒక గట్టి శక్తి కలిగియుండును. ఒక లోహపు శిల వలె హృదయములో నాటుకపోవును. హృదయముపై ఒక పవిత్ర ప్రభావమును చూపును. హృదయమును తన వైపు ఆకర్షించును. ఎవరిపై అవతరించునో అతన్ని వీర పురుషునిగా చేయును. తుదకు అతనిని చురుకైన ఖడ్గముతో ముక్కలు ముక్కలు చేసినను లేదా అతన్ని ఉరికంభముపై ఎక్కించినను లేదా ప్రపంచములో సాధ్యమైన ప్రతి బాధకు గురిచేయబడినను, అన్ని విధాలా అవమానించి, అగౌరవపరచి, మండుతున్న అగ్నిపై కూర్చొబెట్టినను లేదా కాల్చబడినను నాపై అవతరించిన వాక్కు అల్లాహ్ తఆలాది కాదని అతడెన్నడు అనడు. ఎందుకనగా అల్లాహ్ తఆలా అతనికి దృఢమైన నమ్మకము కలిగించును. తన ముఖమునకు ప్రియునిగా చేసుకొనును. ప్రాణము, గౌరవము, ధనము అతని దృష్టిలో కట్టెపుల్ల వలె అగును. ప్రపంచమంతయు అతన్ని తన పాదముల క్రింద నలగదొక్కినను అతడు అల్లాహ్ తఆలా ఆస్థానమును వీడడు. నమ్మకము, ధైర్యము, స్థిరత్వములో సాటిలేని విధముగా యుండును. కాని షైతాన్ వాణి పొందువారు ఈ శక్తిని పొందరు, వారు పిరికివారగుదురు. ఎందుకనగా షైతాన్ కూడ పిరికి గలవాడే.

---

☆ షైతానీ స్వప్నము లేదా వాణిలో ఏదైనా భవిష్యవాణి యుండవచ్చునా అనే ప్రశ్నకు సమాధానిమిట్లు గలదు. పవిత్ర ఖుర్ఆన్ ప్రకారము తెలియునదేమనగా షైతానీ స్వప్నము లేదా వాణిలో ఏదైనా భవిష్యవాణి యుండవచ్చును కాని అందులో మూడు లక్షణములుండును. (1) ప్రథమ: ఆ భవిష్యవాణిలో అధికారము యుండదు. ఉదా॥ అల్లాహ్ తఆలా వాక్కులో ఇటువంటి భవిష్యవాణీలుండును. అనగా ఫలానా వ్యక్తి దుష్టత్వమును వీడనిచో మేము నాశనం చేయుదుము. ఫలానా వ్యక్తి సత్యమును ప్రదర్శించినిచో మేమతనికి ఇటువంటి గౌరవములు బహుకరింతుము. మేము మా సందేశహరున్ని బలపరచుచు ఫలానా ఫలానా సంకేతమలును చూపుతుము. ఎవరు వాటికి పోటీ పడలేరు. మేము తిరస్కృతులను ఫలానా శిక్షకు గురి చేయుదుము. విశ్వాసులకు ఇటువంటి విజయము, సహాయము అందింతుము. ఇవి అధికారము గల భవిష్యవాణీలు. షైతాన్ ఇటువంటి భవిషవాణీలను చేయలేడు. (2) ద్వితీయ: షైతానీ స్వప్నములు, వాణీలు లోభికుల వలె యుండును. అందులో అధికముగా భవిష్యవాణీలు యుండవు. ఎంత తక్కువ పరిమాణంలో యుండుననగా సముద్రమునకు పోటీగా ఒక చుక్క. (3) తృతీయ: తరచుగా అందులో అబద్ధముండును. కాని దయామయుని వాక్కులో సత్యము అధికముగా యుండును. షైతానీలో ఇందుకు భిన్నముగా యుండును. మేము మొత్తము అనే పదమును దయామయుని స్వప్నమలు లేదా వాణీలకు ఎందుకు ఉపయోగించలేదనగా వీటిలో కూడ వాణీలు పోలికలు గల వాక్యములు యుండును. లేదా అర్ధము చేసుకొనుటలో పొరపాటు సంభవించును. కనుక మూర్ఖులైన అవివేకులు అబద్ధమని భావింతురు. వారి ఉనికి కేవలం పరీక్షగా యుండును. కొన్ని దైవ భవిష్యవాణీలు హెచ్చరికతో కూడి యుండును. అవి వాయిదా పడే అవకాశముండును. గుర్తుంచుకో వలసిన మరో విషయమేమనగా షైతానీ వాణీ దుర్మార్గుని, అపవిత్ర వ్యక్తిని పోలియుండును. కాని దయామయుని వాణీలు పవిత్ర హృదయులు, అల్లాహ్ తఆలా ప్రేమలో లీనమైనవారికి మాత్రమే అధికముగా అగును."

(హఖీఖతుల్ వహి, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 140-142)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

(10.7.2015 నాటి హుజూర్ గారి జుమా ప్రసంగం రంజాన్‌ను గూర్చి)

(3 భాగం)

కావున ఈ విషయమును ఎల్లప్పుడు ముందుంచు కొనవలెయును. మరియు దానికి అనుగుణంగా ఆలోచించ వలెయును. రమజాన్ మాసపు చివరి దశకంలో అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుట కొరకు, విశ్వాసాన్ని ఎల్లప్పుడు పదిలపరచుకొనుటకు, మరియు దైవభీతిపై స్థిరపడుటకు, మరొక విషయం, మరొక వస్తువు, లేదా మరొక అంశం వైపు ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శ్రద్ధను చూపించడమే కాకుండ ఒక శుభవార్తను అందించిరి. ఆ శుభవార్త ఏమనగా చివరి దశకపు రోజులలో లైలతుల్ ఖదర్ యుండును. ఒక హదీసులో హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు తాలా అన్‌హు ఉల్లేఖనం ప్రకారం ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపిరి. ఎవరైతే విశ్వాసభరితంగా, తనను తాను పరీక్షించుకొంటు రమజాన్ మాసపు ఉపవాస దీక్షను నెరవేర్చునో అతని గత పాపములు క్షమించి వేయబడుతాయి. ఎవరైతే విశ్వాసభరితంగా, తనను తాను పరీక్షించుకొంటు లైలతుల్ ఖదర్ రాత్రిలో ఆరాధనలు సల్పునో అతని గత పాపములన్నియు క్షమించి వేయ బడుతాయి.

లైలతుల్ ఖదర్ (ఎంతో విలువైన రాత్రి) కి చాలా ప్రత్యేకత గలదు. అదే విధముగా రమజాన్ ఉపవాసములకు కూడ చాలా ప్రత్యేకత గలదు. ఒకే రాత్రి పాపములన్ని క్షమించబడటం మంచి విషయమే. కాని గత మార్పులను ముందుంచు కొనుచు, రమజాన్ మాసపు ముప్పది దినములలో కూడ అదే మార్పుపై నిలకడ ఉండడం అనివార్యమైన షరతు అని అల్లాహు తాలా తెలుపడం జరిగినది. విశ్వాసం మరియు ఆత్మ పరిశీలన. అనగా రమజాన్ మాసపు ఉపవాసపు దినములు మరియు లైలతుల్ ఖదర్‌ను పొందడం మరియు పాపములను క్షమింపజేసుకోవడం. ఒక వేళ గడిచిన ఉపవాసములలో ఏవైన లోపాలు ఉన్నచో ఈ చివరి రోజులలో వాటిని దూరం చేసుకొనుటకు ప్రయత్నించాలి. ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం ఎవరికైతే లైలతుల్ ఖదర్ లభించుతుందో వారి పాపములే క్షమించబడుతాయి అని తెలియ పరచకుండ ఉపవాసములను, లైలతుల్ ఖదర్‌ను విశ్వాసంతో, ఆత్మ పరిశీలన చేసుకొనుచు గడిపే వారందరు అల్లాహ్ తాలా మన్ననలపై నమ్మకమును ఉంచుకొనవలెయుననిరి. అల్లాహ్ తాలా వారిని క్షమించివేయును.

విశ్వాసుల కొరకు అల్లాహ్ తాలా చాలా ప్రత్యేకతలను, షరతులను విధించినాడు. అదేవిధముగా ఎచటనైతే అల్లాహ్ తాలా ఈ షరతులను విధించెనో అచట సమయానుకూల నడవడికను కూడ జోడించడం జరిగినది. అల్లాహ్ తాలాపై విశ్వాసం మరియు సత్కార్యాములు. విశ్వాసం అనగా ఏమిటనే అంశం వైపు కూడ శ్రద్ధ చూపించ వలసి యున్నది.

అల్లాహ్ తాలా విశ్వాసుల కొరకు చాలా చిహ్నములను అనగా సంకేతములను సూచించెను. అందులో ఒక చిహ్నము اِنَّمَا الْمُؤْمِنُوْنَ الَّذِيْنَ اِذَا ذُكِرَ اللّٰهُ وَجِلَتْ قُلُوْبُهُمْ అనగా అల్లాహ్ తాలా చర్చ కొనసాగినచో ఎవరి హృదయములు భయ భ్రాంతులు చెందునో వారే విశ్వాసులు. క్రమం తప్పకుండ అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరించాలి అనే భావన కలిగి యుండడమే విశ్వాసుల చిహ్నము. మరియు ఎప్పుడైన అల్లాహ్ తాలా నుండి ఏదైనా జ్ఞప్తి చేయబడినచో వారు భ్రాంతి చెందాలి అని అల్లాహ్ తాలా ఆజ్ఞాపించెను. కావున అనేక సార్లు అల్లాహ్ తాలా నుండి సమయస్ఫూర్తి పనులు, ఇతరుల హక్కులను నెరవేర్చ వలెయును అని ఆజ్ఞాపించడం జరిగినప్పుడు మరల వాటివైపు శ్రద్ధను కనబర్చినప్పుడు మనము వాటిని ఎల్లప్పుడు దృష్టి యందుంచు కొనవలెయును. అల్లాహ్ వైపు నుండి వాటిని ఆచరింపుమని ఆదేశం లభించిన కూడ మానవుడు వాటిని ఆచరించనిచో అట్టి వారు పై సూక్తి ప్రకారం విశ్వాసుల సమూహంలో చేర్చబడుతారా? లేదా మనము ఆసక్తి చూపించనిచో మనము ఆ సమూహంలో లెక్కించ బడుదుమా? ప్రవక్త ఇలా తెలయపరిచిరి. ప్రతి వ్యక్తి విశ్వాసభరితంగా, తనను తాను పరీక్షించుకొంటు రమజాన్ మాసపు ఉపవాసపు దీక్షను నెరవేర్చినచో లేదా లైలతుల్ ఖదర్ రాత్రిలో ఆరాధనలు సలిపినచో అతని గత పాపములన్నియు క్షమించి వేయ బడుతాయి.

రమజాన్ మరియు లైలతుల్ ఖదర్ పరస్పరము విడదీయరానివి. అల్లాహ్ తాలా అతని ప్రవక్త ఆదేశములు నిబంధనలతో కూడి యుండునని నేను మొదట్లోనే చెప్పినాను. మానవుని విశ్వాసములో బలహీనత ఉన్నచో, ఇతరుల హక్కులను హరించుచున్న కూడ నేను లైలతుల్ ఖదర్ ను వీక్షించినానని అతడు తెలిపినచో దుఆ ప్రత్యేక స్థితి అతనిలో ఏర్పడి తనలో పూర్తిగా విప్లవం సృష్టించుకొన్నచో నిజముగానే అతనికి అల్లాహ్ తాలా తన శుభములను, కరుణను ప్రసాదించును. అప్పుడు అల్లాహ్ తాలా ఆదేశములపై స్థిరంగా నిలుచుచు వాటిని పాటించుటయే అదియు కోరుకొనును. వారు చెప్పిన ప్రకారం ఇట్టి స్థితి ఏర్పరచినచో అతను లైలతుల్ ఖదర్‌గా భావించినది అతని మానసిక మోక్షము కావచ్చును. విశ్వాసము కూడ పూర్తి కావలెయును. ఆత్మ పరిశీలన కూడ చేసుకొన వలెయును.

ఈ విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఈ విధముగా తెలిపిరి. లైలతుల్ ఖదర్ ఒక ప్రత్యేకమైన రాత్రి కాదు. లైలతుల్ ఖదర్ మూడు రకాలుగా యుండును. రమజాన్ మాసంలో వచ్చు రాత్రి ఒకటి, సందేశహరుని కాలము ఒకటి, ఒక మానవుడు పవిత్రునిగా మారి, ప్రాపంచిక మలినములన్నింటి నుండి పరిశుభ్రుడై, ప్రగాఢ విశ్వాసమును కలిగి తన ఆత్మ పరిశీలన చేసుకొంటు దుష్కార్యములన్నింటి నుండి దూరమైనప్పుడు అది మూడవ లైలతుల్ ఖదర్. మనకు అది లభించినచో, మనము అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారమైనచో, అతని ఆదేశములను పాటించు వారమైనచో, తమ ప్రార్థనల ప్రమాణములను పెంచుకున్న వారమైనచో అల్లాహ్ తాలా మనలను పొందవలెనని ఆదేశించిన లక్ష్యము కూడ నెరవేరినట్లు అగును. మనము ఆ స్థాయిని పొందినచో, లేదా దానిని మనము ఆచరించినచో ప్రతి పగలు, ప్రతి రాత్రి మన కొరకు దుఆ స్వీకరించు సమయముగా మారును. మనము ఆ॰ హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం నిజమైన శిష్యున్ని విశ్వసించిన వారమైనందున మన ప్రతి వచనం, ప్రతి కార్యము, అల్లాహ్ తాలా ప్రీతికే అంకితము కావలెయును. మరియు ఆ అంకిత భావం ఏర్పడునంత వరకు మనము ప్రయత్నములు కొనసాగించ వలెయును. మనము ఆత్మ పరిశీలన చేసుకొనుచు మన జీవితమును కొనసాగించు వారము కావలెను. రమజాన్ శుభములు మనలో సదా నిలిచి యుండ వలెయును.

మనలో అధికులు ఈ లైలతుల్ ఖదర్‌ను పొందు భాగ్యము అల్లాహ్ తాలా మనకు కలిగించు గాక! ఆ ఘడియ దుఆ ల ఆమోదమునకు అనుకూలమైన ఘడియ. ఇది రమజాన్ మాసపు చివరి రోజులలోనే వచ్చును. దీనిని పొందినచో అది మనలను సత్కార్యాములపై నడిపించును, నిష్టాపరతపై నడిపించునని ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. మన గత పాపములన్నియు క్షమించబడు గాక! ఇకపై కూడ పాపముల నుండి దూరముండు శక్తిని అల్లాహ్ తాలా మనకు కలిగించు గాక! (ఆమీన్)

✡✡✡✡✡✡

✡✡✡

# జుమా ప్రసంగము

మన ఉపవాసాలకున్న ప్రత్యేకత ఏమిటనగా వీటి ద్వారా మనలో దైవభీతి కలుగవలెను. చెడుల నుండి తమను తాము రక్షించుకోవలెను. ఉపవాసము యొక్క ముఖ్యోద్దేశము కేవలం మీరు దైవభీతిలో వృద్ధి చెందవలెను. ఒక మాసం మొత్తము శిక్షణ నిర్వహించబడును. అందులో మీరు దైవభీతిని పెంపొందించుకొనుటకు ప్రయత్నించుము. ఈ దైవభీతియే మీ సత్కార్యములను ఉన్నత స్థాయికి చేర్చుటలో కూడ పెంచుటలో ముఖ్య భూమిక పోషించును. ఈ దైవభీతియే మీకు సదా ఆచరణయోగ్యమైన సత్కార్యములకు కూడ ఆధారంగా నిలుచును. అదే విధముగా దైవ అనుగ్రహము అనుగ్రహింప బడుటలో కూడ కీలక ప్రాత పోషించును మరియు గత పాపములను మన్నించుటకు కారణమగును.

నేడు ఇచట ధర్మము పేరుతో పేరు గాంచిన ధర్మకర్తలు ముసల్మానులతో అల్లాహ్ తాలా ప్రీతికి వ్యతిరేకమైన, దైవభీతి నుండి దూరం చేయు ఎన్నో కార్యక్రమాలను చేయిస్తున్నారు. ఈ విషయములో అహ్మదీయులు ఎంతో అదృష్టవంతులు. వారికి సమయాను కూలపు అవతారదుని మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడిని విశ్వసించే భాగ్యం లభించినది. వారు మనకు ఇస్లాంను గూర్చిన అతి సున్నితమైన భోదనలను కూడ భోదించిరి.

నిష్కాపరత అనగా, ఈ నిష్కాపరత మనకు ఏ విధముగా లభిస్తుంది అనే అనేక అంశాలను కూడ వారు మనకు నేర్పినారు. కావున వారు ప్రతి అహ్మదీయుడితో ఏమి ఆశిస్తున్నారు అనే విషయాలను తెలుసుకొనుటకు నేను ఈ రోజు మీ ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మన విశ్వాస అభివృద్ధికి దోహద పడే, మన నిష్కాపరతకు పటిష్టతను చేకూర్చే కొన్ని ఉపదేశాలను వినిపించెదను. అవి ఈ శిక్షణ మాసంలో మనము నిష్కాపరతను ఎలా సాధించుకొవాలి అనే విషయములకు ఒక ప్రణాళికగా దోహద పడుతాయి.

నేడు కొందరు ముస్లింలు కొన్ని గ్రూపులుగా విడిపోయి ఇస్లాం నామమున విధ్వంసను సృష్టిస్తున్నారు. చెడు కార్యకలాపాలు చేపట్టుచున్నారు. ఎవరు కూడ వీరు కొందరు వ్యక్తులే అని భావించరు. లేదా కొన్ని వర్గీయుల వారిని భావించరు. వారు ఇస్లాంనకు తలవంపులు తెస్తున్నారు. అందువలన ఇస్లాం భోదనలే ఈ విధముగా ఉన్నాయని కొందరు ఇస్లాంపై నిందలు వేయుచున్నారు. ఇస్లాం నామముతో చేయు ఏ కార్యమైన, అది ఎవరు చేసిన మొత్తానికి వాటి వలన ఇస్లాం వ్యతిరేకులకు, ధర్మ విరుద్దులకు ఇస్లాంపై వ్రేలు చూపుటకు అవకాశంను కల్పించినట్లగును.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 10 జూన్ 2016 ( 10 ఎహసాన్ 1395 హి.షు) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ

ఓ విశ్వాసులారా! మీరు (ధార్మికులు కావలయునను) ఉద్దేశ్యముతో మీ కన్న పూర్వమున్న వారికి విధింపబడినట్లే మీకును ఉపవాస నియమము విధింపబడియున్నది. (అధ్యాయము 2: 184)

అల్లాహ్ తాలా ఈ సూక్తిలో మన ఇహ, పర లోకములను చక్కదిద్దుకునే ఒక ప్రత్యేక అంశం వైపు మనకు శ్రద్ద చూపడం జరిగినది, ఆ అంశం ఏమనగా لَعَلَّكُمْ تَتَّقُوْنَ కావున కేవలం ఇస్లాంనకు పూర్వం కూడ ఉపవాసములు విధింపబడి యున్నందునే మనలో ఉపవాసాలను విధింపబడలేదు. మన ఉపవాసాలకున్న ప్రత్యేకత ఏమిటనగా వీటి ద్వారా మనలో దైవభీతి కలుగవలెను. చెడుల నుండి తమను తాము రక్షించుకొవలెను. ఉపవాసము అనగా అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఒక మాసం వరకు సాధారణ జీవితంలో మనకు అనుమతించిన విషయాలను కూడ మనము వదులుకోవడం. కావున మానవుడు ఈ మాసంలో తనకు అనుమతినిచ్చిన విషయాలను కూడ వదులు కొనుటకు ప్రయత్నిస్తున్నప్పుడు, అనుమతి లభించని, చెడు పనులను ఆచరిస్తు జీవితంను ఎలా గడుపగలడు?. ఒకవేళ మానవుడు నేను అల్లాహ్ తాలా అనుగ్రహం పొందుటకై ఈ రోజులను గడుపుచు అల్లాహ్ తాలా వారించిన పనులను వీడి అతడు ఆచరించమని ఆదేశించిన సత్కార్యములు చేయాలనే సంకల్ప దృష్టి ఎల్లప్పుడు మనముందు లేనిచో, అందుకై మనము ప్రయత్నించనిచో మన ఉపవాసాలు మనకు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చవు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెలిపిరి: అల్లాహ్ తాలాకు మిమ్ములను అన్నపానియాల నుండి దూరం ఉంచవలసిన అవసరం ఏమియు లేదు.

(బుఖారి కితాబ్ స్సౌమ్ బాబ్ మన్‌లం యద్ఉ ఖౌల జ్జూర్, హదీస్ నెం 1903)

ఉపవాసము యొక్క ముఖ్యోద్దేశము కేవలం మీరు దైవభీతిలో వృద్ధి చెందవలెను. ఒక మాసం మొత్తము శిక్షణ నిర్వహించబడును. అందులో మీరు దైవభీతిని పెంపొందించుకొనుటకు ప్రయత్నించుము. ఈ దైవభీతియే మీ సత్కార్యములను ఉన్నత స్థాయికి చేర్చుటలో కూడ పెంచుటలో ముఖ్య భూమిక పోషించును. ఈ దైవభీతియే మీకు సదా ఆచరణ యోగ్యమైన సత్కార్యములకు కూడ ఆధారంగా నిలుచును. అదే విధముగా దైవ అనుగ్రహము అనుగ్రహింప బడుటలో కూడ కీలక ప్రాత పోషించును మరియు గత పాపములను మన్నించుటకు కారణమగును.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో హదీసులో ఈ విధముగా తెల్పిరి: ఒక వ్యక్తి రమజాన్ మాసపు ఉపవాసాలను విశ్వాసంతో, తన జ్ఞానేంద్రయాలను అదుపులో ఉంచుకొనుచు పాటించినచో ఆ వ్యక్తి యొక్క గత పాపములన్నియు క్షమించబడుతాయి.

(బుఖారి కితాబ్ స్సౌమ్ బాబ్ మన్ సామా రంజానా...1901)

కావున గత పాపములు క్షమించబడినప్పుడు, దైవభీతిపై నిలకడ కల్గియున్నచో వాస్తవంగా అతడు రమజాన్ మాసము ప్రయాణంలో విజయమును సాధించడమే గాకుండ తన జీవితపు లక్ష్యమును పొందిన వారగుదురు.

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో దైవభీతి ప్రయోజనాలను గూర్చి వివరించడం జరిగినది. అందులో ఒక ప్రయోజనంను గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు: فَاتَّقُوا اللّٰهَ يٰٓاُولِي الْاَلْبَابِ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ (అల్ మాఇదా:101) కావున ఓ వివేక వంతులారా! మీరు సాఫల్యం పొందుటకు దైవభీతిని కల్గింపజేసుకొనుము. జీవితమును ధన్యం చేసుకొనుము. సాఫల్యమును పొందకూడదని ఆలోచించు వారు ఎవరైనా ఉందురా? ప్రపంచ విజయములన్నియు ఇచటనే యుండిపోవును. వాస్తవమైన సాఫల్యం అనగా ఈ ప్రపంచ విజయముతో పాటు పరలోక విజయమును పొందుట. దానిని గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేసెను. ఒక వేళ మీరు వివేక వంతులే అయినచో శ్రద్దతో ఆలకించుము. కేవలం దైవభీతిని కల్గినప్పుడే సాఫల్యము మీకు లభించును. నేడు ఇచట ధర్మము పేరుతో పేరు గాంచిన ధర్మకర్తలు ముసల్మానులతో అల్లాహ్ తాలా ప్రీతికి వ్యతిరేకమైన, దైవభీతి నుండి దూరం చేయు ఎన్నో కార్యక్రమాలను చేయిస్తున్నారు. ఈ విషయములో అహ్మదీయులు ఎంతో అదృష్టవంతులు. వారికి సమయానుకూలపు అవతారున్ని మరియు ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడిని విశ్వసించే భాగ్యం లభించినది. వారు మనకు ఇస్లాంను గూర్చిన అతి సున్నితమైన భోదనలను కూడ భోదించిరి.

నిష్కా పరత అనగా, ఈ నిష్కాపరత మనకు ఏ విధముగా లభిస్తుంది అనే అనేక అంశాలను కూడ వారు మనకు నేర్పినారు. కావున వారు ప్రతి అహ్మదీయుడితో ఏమి ఆశిస్తున్నారు అనే విషయాలను తెలుసుకొనుటకు నేను ఈ రోజు మీ ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మన

విశ్వాస అభివృద్ధికి దోహద పడే, మన నిష్కాపరతకు పటిష్టతను చేకూర్చే కొన్ని ఉపదేశాలను వినిపించెదను. అవి ఈ శిక్షణ మాసంలో మనము నిష్కాపరతను ఎలా సాధించుకొవాలి అనే విషయములకు ఒక ప్రణాళికగా దోహద పడుతాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి:

దైవభీతి అనునది ఒక సాధారణమైన అంశం కాదు. దాని వలన మానవునిలో గల శక్తి సామార్థ్యములన్నింటిపై ఆధిపత్యంను కల్గియున్న షైతానులన్నింటిని ఎదుర్కొనవచ్చును. మానవుడు మోహప్రదమైన స్థాయిలో ఉన్నప్పుడు అతని శక్తులన్ని షైతానుగానే పరిగణించ బడుతాయి, అనగా చెడును తలపెట్టాలనే ఆలోచనలన్నియు, శక్తి సామార్థ్యములన్నియు. ఇవి మానవున్ని చెడు వైపు ప్రేరేపించును, మంచి నుండి దూరం చేయును. అందువలనే వీటిని మానవునిలోని షైతాను అని అంటారు. మరల ఇలా తెల్పిరి: ఒకవేళ మానవుడు మోహన స్థితిలో ఉన్నప్పుడు ఈ శక్తులన్ని, ఈ సామార్థ్యములన్ని సంస్కరించబడనిచో అవి మానవున్ని బానిసగా మార్చుకుంటాయి. మరల ఇలా తెల్పిరి: విజ్ఞానం, వివేకం ఈ రెండు కలసి అపశ్రుతిలో పనిచేసినప్పుడు షైతాన్ ఏర్పడుతుంది. విజ్ఞానం చాలా ఉత్తమమైన సంపద, అదే విధముగా వివేకవంతుడైన మానవుడు తన వివేకంతో చాలా గొప్ప గొప్ప పనులు చేస్తూంటాడు. కాని మానవుడు గర్వించ దగిన ఈ వివేకం, విజ్ఞానం రెండు తప్పుడు కార్యములకై ఉపయోగించినచో, సత్కార్యములకు భిన్నంగా నిలిచినచో అవి షైతాన్‌గా మారును. అందుకే దైవజనుల కార్యము ఏమనగా తమ ఇతర శక్తులను, విజ్ఞానం, వివేకంలను ఎప్పటికప్పుడు పునర్వవ హరించుకోవలెను.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 33, ఎడిషన్ 1985)

దైవ జనులు ఎవరు? వారి కార్యములు ఏమిటి? ఈ శక్తి సామార్థ్యములు అనగా అల్లాహ్ తాలా ప్రసాధించిన విజ్ఞానం, వివేకం మొ॥న వాటిని సరైన విధముగా ఉపయోగించ వలెను, ఇదియే దైవ జనుడి కార్యము. అలా కానిచో కేవలం చెడుకే ఉపయోగించ బడుచున్నచో ఇవి మానవునికి నష్టమును కల్గించును, ఆపై అల్లాహ్ తాలా నుండి దూరం చేయును, షైతాన్‌కు దగ్గరిగా చేయును.

మరల వారు (అ) ఇలా తెల్పిరి: దైవభీతి అంశం చాల సున్నితమైన అంశం, దానిని సాధించుకొనుము. దేవుని ఔనత్వమును హృదయంలో స్థిరపర్చుకో, ఎవరి కర్మలలో ఒక ఆవగింజంత కల్పితము ఉన్నను అతని ఆచరణలన్నియు అతని ముఖంపైనే త్రిప్పి కొట్టబడును. ఏ కార్యములో కూడ కల్పితములు ఉండకూడదు. ఇతరులకు చూపించు తపన ఉండకూడదు. పేరు ప్రతిష్టలకూ చేయునవి కాకూడదు. ఒకవేళ అలా అయినచో అతని కార్యములన్ని అల్లాహ్ కొరకు కాదని అర్థం. అవి ఆరాధనలే అయినను, ఉపవాసాలే అయినను, పవిత్ర ఖుర్‌ఆన్ పఠనమే అయినను. లేక మరేదైన సత్కార్యమే అయినను. మరల ఇలా తెల్పెను: దైవజనుడు కావడం చాలా కష్టముతో కూడిన కార్యము. ఉదా॥ ఎవరైనా ఒక వ్యక్తి నీవు పెన్నును దొంగలించావు అని అనినచో, నీవు ఎందుకు కోపోద్రిక్తుడవు అవుతావు. ఒకవేళ మరెవరైనా నా పెన్ను ఇక్కడ పడి యుండగా నీవు ఎందుకు దొంగిలించావు? అని ప్రశ్నించిన లేదా నీవు ఎందుకు తీసుకున్నావు అని అడిగినా నీకు కోపం ఎందుకు వచ్చును? నీ సహనం కేవలం దైవం కొరకై యుండవలెను. ఒక వేళ నీలో సత్కార్యపు లక్షణమే ఉన్నచో, దైవభీతియే ఉన్నచో నీవు అల్లాహ్ కొరకే నీ కోపంను దిగమింగవలెను. చిన్న చిన్న విషయాలకే నీ పరువు ప్రతిష్ఠలను గూర్చి ఆలోచించకుము. నీ కర్మలన్నింటిని దైవానుగ్రహమునకు అనుగుణంగా మార్చుకొనుము. మరల ఇట్లనిరి, ఈ కోపోద్రేకం నీ ఆత్మ సంస్కారమైనది కానందునే కల్గుచున్నది. ఈ కోపం ఎందుకు వచ్చినదనగా నీ లక్ష్యము దైవ ప్రీతిని సాధించడం కాకుండా కేవలం నీ గౌరవ మర్యాదలను నిలుపుకొనుటకు మాత్రమే నీవు కర్మలను చేయుచున్నావు. మానవుడు అనేక రకాల మరణాలు స్వీకరించనంత వరకు అతడు దైవజనుడు కాలేడు. మరల ఇలా తెల్పిరి: అద్భుతములు, దైవవాణీలు దైవభీతిలోని ఒక భాగం మాత్రమే. కాని ముఖ్యమైనది దైవభీతియే. ఒకవేళ ఎవరైన నాకు దైవవాణీలు, అద్భుతాలు చూపబడుచున్నాయని తెల్పినచో అవి కేవలం దైవభీతి వలనేనని గుర్తించుము. అది కేవలం ఒక సాధారణమైన విషయము. కాని అన్నింటికన్న ముఖ్యమైనది కేవలం దైవభీతియే. అందువలనే మీరు దైవవాణీల, అద్భుతముల వెనుక పరుగిడకుము. కేవలం దైవభీతిని పొందుటకు మాత్రమే పరుగిడుము. దైవజనుల దైవవాణులు సత్యంతో కూడినవై యుండును. ఒకవేళ దైవభీతి లేనిచో దైవవాణులు నమ్మకమైనవి కావని గుర్తుంచుకొనుము. అవి షైతాన్ ప్రభావంతో కూడినవై యుండును. ఒకరి నిష్కాపరతను వారిపై అవతరించే దైవవాణుల ద్వారా గుర్తించకుము. అంతేగాకా ఒకవ్యక్తికి స్వచ్ఛమైన స్వప్నంలు వచ్చినచో అతడు దైవజనుడని, మరొక వ్యక్తికి దైవవాణులు, దైవ స్వప్నంలు వచ్చినచో అతడు పావనుడని భావించకుము. కేవలం మీరు అతని నిష్కాపరతను దృష్టియందుంచుకొని మాత్రమే అతనిని పరీక్షించుము. ఒక వేళ అతని స్వప్నంలు, దైవవాణులను పరీక్షించ దల్చినచో అతనిలో ఎంత వరకు దైవభీతి యున్నదో పరిశీలించుము. ఉదా॥ ఎవరైన నీవు నా వస్తువును ఎందుకు తీసుకున్నావు అని ప్రశ్నించినచో కోపం వచ్చును. ఈ విధముగా కోపం చెందుట, ఉద్రేకంనకు గురి అవుట, తన హక్కు కొరకు ఇతరులకు నష్టమును చేకూర్చుట వంటివి యున్నచో అతనిలో దైవభీతి లేదని అర్థం. ఒకవేళ ఆ దైవభీతియే లేనిచో అతడు లక్షల సార్లు నాకు స్వచ్ఛమైన స్వప్నంలు వస్తాయని తెల్పిన, లేక దైవ స్వప్నంలు వస్తాయని తెల్పిన అవి అన్నియు వట్టి మాటలే అగును. మరల ఇలా తెల్పిరి: దైవ వాణులు అవతరిస్తున్నందునే అతనిని విశ్వసించకుము. అతని దైవవాణులను అతని లో గల నిష్కాపరతతో పరిశీలించుము. ఒక అంచనాకు చేరుకొనుము. అన్ని మార్గాలను మూసివేసి కేవలం దైవభీతి మార్గమునే అవలంభించుము. అవతారుల మార్గమును అనుసరించుము. ప్రపంచములో అవతరించిన ప్రవక్తలందరు దైవభీతినే భోదించుటకు వారి వారి కాలంలో వచ్చిరి. "ఇన్ అవ్‌లియావుహు ఇల్లల్ ముత్తఖూన్" (అల్ అన్ఫాల్:35) పవిత్ర ఖుర్‌ఆన్‌లో దైవభీతికి చెందిన అతి సున్నితమైన మార్గములను కూడ బోధించడమైనది. సంపూర్ణ ప్రవక్త యొక్క సమాజం కూడ సంపూర్ణంగానే యుండును. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తలందరికి నాయకులు, అందువలనే ప్రవక్తుత్వపు ప్రత్యేకతలన్ని వారిపై పూర్తిగావించ బడినవి. కావున అల్లాహ్ తాలాను ప్రసన్నం చేసుకోదలిచిన వారు, అద్భుతములను వీక్షించదల్చిన వారు, వైవిధ్యభరితమైన శక్తులను చూడదలచిన వారు తమ జీవితంలో కూడ వైవిధ్య భరితమైన మార్పులను కల్గియుండవలెను.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 301-302, ఎడిషన్ 1985, లండన్)

కావున ఈ విప్లమును సృష్టించుకోవలసిన అవసరం మనకు ఎంతైన గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించువారము, వారి సమజంలో భాగాస్వాములము అయినప్పుడు వారి (స) నడవడిక మనకు ఎల్లప్పుడు మార్గదర్శకమే అగును. అందుకొరకు వారు అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకొని, అసలైన దైవభీతిని పొందుటకు ప్రయత్నించవలెను.

ప్రతి సత్కార్యమునకు మూలం దైవభీతియేనను విషయంను వివరించుతు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి: దైవభీతిని పొందుము. దైవభీతియే అన్ని సత్కార్యములకు మూలాధారం. దైవభీతి యొక్క అర్థం ఏమనగా, అతి సూక్ష్మమైన పాపముల నుండి తనను తాను రక్షించుకొనుట. దైవభీతి గల మరో అర్థం ఏమిటనగా పాపమునకు అస్కారము యున్న ప్రతి అంశం నుండి వైదొలిగి తనను తాను రక్షించు కొనుట. కేవలం బహిర్గతముగా కనిపించే చెడుల నుండే దూరం ఉండకుండా, అనుమానంనకు చోటు గల ప్రతి అంశం నుండి వైదొలగవలెను. మరల ఇట్లనిరి. ఉదా॥ హృదయం ఒక పెద్ద నది లాంటిది. అందులో నుండి చిన్న చిన్న నదులు కూడ వెలువడును. వాటిని సూవయా రాజ్ బహా అందురు. పంజాబ్‌లో, భారత దేశంలో, పాకిస్థాన్‌లో వీటిని సూవయ రాజ్ బహా అందురు. అది అక్కడి ప్రాంతీయ భాష. మరల ఇలా తెల్పిరి: హృదయపు చెలిమ నుండి అనేక చిన్న చిన్న చెలిమలు వెలువడుతుంటాయి. ఉదా॥ నాలుక వంటివి, నాలుక, చేతులు మొ॥న వాటిపై హృదయ ప్రభావం తప్పకుండా ఉండును. లేదా హృదయపు నది నుండి చిన్న చిన్న జలపాతములు ఏర్పడును. అవి నాలుక మొ॥. ఒకవేళ చిన్న కాలువలోని నీరు కలుషితంగా, దుర్గంధముగా ఉన్నచో పెద్ద నది నీరు కూడ కలుషితంగా, దుర్గంధముగానే యున్నదని మనము భావించెదము. కావున ఎవరి నాలుకైన, చేతులైన, కాళ్ళైన పవిత్రముగా యున్నచో వారి హృదయం కూడ పవిత్రముగా యున్నదని భావించుము. ఒక వేళ ఎవరి నాలుకైన చెడును బహిర్గతపర్చుచున్నచో, ఉపవాసములు ఉన్నను వారు దుర్భాషలాడుచున్నచో, తగాదలు పడుచున్నచో, వారి హస్తములు చెడును తలపెట్టుచున్నచో, వారి హృదయములు పరిశుభ్రమైనవి కావని గ్రహించుము. ఇలాంటి వారే దైవభీతి నుండి దూరముగా నుండువారు.

మన జీవితంను నిడారంబరంగా, సహజసిద్ధముగా జీవించుకొనుట వైపు శ్రద్ధ చూపించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: దైవజనుల నిబంధన ఏమిటనగా వారు తమ జీవితమును నిడారంబరంగా, సహజసిద్ధముగా కొనసాగించవలెను. ఇది దైవభీతిలోని ఒక భాగము. దీని ద్వారనే మనము అనవసరపు కోపోద్రేకములను వ్యతిరేకించవలెను. అవసరమునకు తగని కోపంతో పోటిపడవలసి యుండును. కోపం సమయానుకూలంగా ప్రదర్శించినచో అది సమంజసం. కాని అకాలంలో వచ్చు కోపం, చిన్న చిన్న విషయాలకే వచ్చు కోపం, తగాదలు, గొడవలు వంటి వాటి నుండి దూరం ఉండవలెను. పేరుగాంచిన దైవజనులు, దైవప్రియుల చివరి హస్తం కోపం నుండి రక్షించుకోవడమే. అన్నింటి కన్న ఘనత గలది, కష్టమైన పని కోపం నుండి రక్షించుకోవడమే. తమ ఉద్రేకములను అదుపులో ఉంచుకొనుట. అనేక రోగాలు కోపం వలనే జనించును. అనగా గర్వం, పొగరు మొ॥నవి కేవలం కోపం వలనే వచ్చును. అలాగే కొన్ని సందర్భాలలో స్వయంగా కూడ ఆ కోపతాపాల నష్టానికి గురి అవుతుంటాడు. మానవునిలో గర్వం ఉన్నందు వలనే అతనికి కోపం వచ్చును. పొగరు కూడ ఉండును. తనకు తానే గొప్ప వానిగా భావించుకొంటాడు. అతనిలో విధేయత మచ్చుకు కూడ ఉండదు. సాధారణమైన జీవిన విధానం అతనిలో ఉండదు. అందువలనే వారికి కోపం ఆఘమోఘాలపై వచ్చును. ఈ కోపమే నేడు అన్ని చోట్ల గృహాల నుండి ప్రారంభమై ప్రపంచము మొత్తములో అల్లకల్లోల పరిస్థితులను నెలకొల్పాయి. మరల ఇలా తెల్పిరి, మానవుడు తనకు తాను ఇతరులపై గొప్పవాడినని భావించుకున్నందు వలనే కోపం వచ్చును. నా సమాజపు వారు

పరస్పరం చిన్న, పెద్ద అనే తారతమ్యాలతో తగువు లాడుకోవడంను లేదా ఒకరిపై మరొకరు తమ తమ గౌరవమును ప్రదర్శించుకోవడంను నేను కోరుకోవడం లేదు. ఇది ఒక విధమైన హేళన. ఇందులో ఒక రకమైన అవమానం దాగి యున్నది. ఈ అవమానం విత్తనము వలే మొలకెత్తి వారి నాశనానికే కారణమవుతుందనే భయం కల్గుతుంది. ఒకవేళ ఎవరినైన అల్పునిగా, చిన్న వాడిగా, తక్కువ జాతి వానిగా లేక మరే విధమైన హేళన ప్రాయంగా చూసినచో అది హేళన క్రిందికే వచ్చును. ఈ హేళనమనే విత్తనము హృదయంలో నాటకున్నచో అది పెరిగి పెద్దదవుతుంది. చివరికి అతని నాశనంనకే కారణమవుతుంది. మరల ఇలా తెల్పిరి: కొందరు ధనవంతులను కలసి చాలా వినమ్రతతో వ్యవవహరించెదరు. కాని పేద వారి మాటలను పేదవాని వలే వినువాడు, వారి హృదయమును సంతోషపర్చు వాడు, వారి మాటను గౌరవించు వాడు, ఇతరులకు బాధను కల్గించు ఎలాంటి పని చేయని వాడు అసలైన ఉన్నతుడు.

అల్లాహ్ తాలా మరల ఇలా తెల్పినాడు: వలా తనాబజూ................. అల్‌హుజురాత్:12) మీరు పరస్పరం ఒకరినొకరు చెడు నామాలతో పిలుచుకోరాదు. ఈ చర్య చాలా దుర్మార్గమైనది. అనగా కేవలం అల్లాహ్ తాలా నుండి దూరం వెళ్ళినవారే, సన్మార్గంను వీడినవారే ఇలా పరస్పరం హేళనతో పిలుచుకొందురు. దుష్టుడు ఏవరు? సన్మార్గంను వీడినవారు, అసత్యం పలుకువాడు, పాపాత్ముడు, చెడు లక్షణాలు గలవారు, విధేయతను వీడినవారు ఇలాంటి వారందరు దుష్టులే. ఇలాంటి చర్యలన్నియు కేవలం దుష్టులు, దుర్మార్గులే చేయుదురు. ఎవరినైన ఒకరు హేళన చేసినచో అతడు హేళనకు గురి కాకుండా మరణంను పొందలేడు. తమ సోదురుల పట్ల చిన్న చూపు చూపకుము. ఒకే చెలిమ నుండి అందరు నీరు త్రాగు చున్నప్పుడు ఎవరి అదృష్టంలో ఎన్ని నీళ్ళు గలవో ఎవరు చెప్పగలరు?. పూజ్యులు, గౌరవనీయులు కేవలం ప్రపంచపు సిద్ధాంతాల వలనే ఎవరు కాజాలరు. దేవుని దృష్టిలో నిష్ఠాపరులు అందరికన్న ఉత్తములు. "ఇన్న అక్రమకుం ఇందల్లాహి అత్‌ఖాకుం ఇన్నల్లాహ అలీమున్ ఖభీర్". (అల్ హుజ్‌రాత్: 14)

(మల్ఫూజాత్ సంపుటి1, పుట36. ఎడిషన్ 1985. లండన్)

ఎవరిని దైవజనులందురో వారిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి:

దైవగ్రంథము ద్వారా తెలియునది ఏమనగా ఎవరైతే వినమ్రతతో, నిడారంభరంగా జీవనంను కొనసాగించుచు, గర్వం ఉట్టిపడునట్లు సంభాషించకుండా చిన్నలు పెద్దవారితో సంభాషించినట్లు సంభాషించువారు మాత్రమే దైవజనులు. దైవజనులు ఎవరనగా చిన్నవారు పెద్దవారితో సంభాషించునట్లుగా ప్రతి ఒక్కరితో సంభాషించు వారే దైవజనులు. లేదా ఒక పేద వాడు ఒక ధనికునితో మర్యాదపూర్వకంగా సంభాషించినట్లు సంభాషించు వారు, లేదా ధనవంతుడైనను లేదా పేరు ప్రతిష్టలు గలవారైనను వారిలో వినయంతో మాట్లాడు ఉత్తమ లక్షణం ఉండును. మరల ఇట్లనిరి: ఏది ఏమైనను విజయమును సాధించు మార్గమునే మనము ఎంచుకొనవలెను. అల్లాహ్ తాలా ఎవరి ఆధినంలో లేడు. అతడు కేవలం స్వచ్ఛమైన దైవభీతిని కోరుకుంటున్నాడు. ఎవరైతే దైవభీతిని పొందెదరో వారే ఉన్నత స్థాయిని చేరుకుందురు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం లేదా హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం గార్లు తమ వారసత్వం ద్వారా ఎలాంటి గౌరవాన్నైన పొందినారా? మన విశ్వాసం ప్రకారం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తండ్రి గారు అబ్దుల్లాహ్ అన్యారాధకులు కారు. కాని వారు ప్రవక్తృత్వంను వారసత్వంగా ఇవ్వలేదు కదా?. ఇది కేవలం ఆ సత్యమూర్తుల హృదయాలలో గల స్వభావం వలన అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించినాడు. ఇదియే అల్లాహ్ తాలా అనుగ్రహంను పొందుటకు కారణమయ్యెను. హజ్రత్ ఇబ్రాహిం అలైహిస్సలాంలో ఉన్న నిష్ఠాపరత, స్వచ్ఛత వలనే వారు తమ కుమారుడిని కూడ అల్లాహ్ కొరకు త్యాగం చేయుటలో వెనుకాడలేదు. అంతేగాకా వారు కూడ స్వయంగా మంటలలో వేయబడినారు. మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛత, స్వాభిమానంను చూడండి, వారు (స) అన్ని రకాల చెడు లక్షణాలన్నింటిని ఎదుర్కొనుచు తమను తాము రక్షించుకొన్నారు. అనేక రకాల సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కొన్నారు, కాని ఏనాడు కూడ వాటిని ఆటంకంగా భావించుకోలేదు. వారి ఈ స్వచ్ఛత, స్వాభిమానం వలనే అల్లాహ్ తాలా వారిని అనుగ్రహించినాడు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 37. ఎడిషన్ 1985. లండన్) ఈ మార్గదర్శనమునే మనము కూడ అవలంభించవలెను.

ఏ విధముగా స్వచ్ఛమైన విజ్ఞత, స్వచ్ఛమైన వివేకం లేదా విజ్ఞానంను పొందగలమో దానిని గూర్చి మరల ఇలా తెల్పిరి: స్వచ్ఛమైన విజ్ఞత, స్వచ్ఛమైన వివేకం లేదా విజ్ఞానం అల్లాహ్ తాలాను ఆశ్రయించ కుండా లభించదు. అందువలనే విశ్వాసుని విజ్ఞత నుండి దూరముండము అని తెలుపబడినది. ఎందుకనగా వారు దివ్యనేత్రంతో తిలకించెదరు. దైవభీతిని పొందకుండా స్వచ్ఛమైన విజ్ఞత, స్వచ్ఛమైన వివేకం లేదా విజ్ఞానంను ఎన్నడు పొందలేము. మరల ఇట్లనిరి, ఒకవేళ నీవు సాఫల్యంను పొందదలచినచో వివేకంతో కార్యచరణ రూపొందించుకొనుము. ఆలోచించుము, ఎత్తులను వేయుము, ఉపాయమును వెదుకుము, నేర్పును ఉపయోగించుకొమ్మని పవిత్ర ఖుర్‌ఆన్ పదే పదే సూచిస్తున్నది. కావున ఒకవేళ ఎవరైనా తన వివేకంను, విజ్ఞతను వక్ర దిశలో వినియోగించినచో అది వారి నాశనమునకే కారణమగును. కాని అల్లాహ్ తాలా ఇచట విజ్ఞతతో, వివేకంతో ఉపాయంతో, నేర్పుతో తమ పనులను చక్కదిద్దుకొమ్మని సూచిస్తున్నాడు. ఈ విషయంను గూర్చియే అల్లాహ్ తాలా పదే పదే పవిత్ర ఖుర్‌ఆన్‌లో హితోపదేశం చేసినాడు. పవిత్ర ఖుర్‌ఆన్ ను గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపినాడు. "కితాబుమ్ మక్‌నూన్" అంతేగాకా పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఆలోచించుకుంటు, అన్వేషించు కుంటు పఠించుమని కూడా తెల్పుచున్నాడు. దైవ గ్రంథమైన పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించుము. అందులో గల రహస్యములను కనుగొనుటకు ప్రయత్నించుము. అనువాదమును చదువుము, విశ్లేషణను చదువుము. రమజాన్ మాసంలో పవిత్ర ఖుర్‌ఆన్ పారాయనం జరుగును. ప్రత్యేకంగా పవిత్ర ఖుర్‌ఆన్ భోదనలు భోదించబడును. వీటివైపు శ్రద్ధను కనబర్చుము. మరల ఇలా తెలిపిరి, పవిత్రునిగా తీర్చిదిద్దుకొనుము. మీ హృదయాలు పవిత్రమైనప్పుడే, మీరు వివేకం విజ్ఞతతో కూడినప్పుడే, మీరు నిష్టాపరత మార్గాలలో అడుగులు వేసినప్పుడే వీటి కలయికల వలన "రబ్బనా మా కలక్త హాజా బాతిలా సుబ్‌హానక ఫకీనా అజాబన్నార్" (ఆలే ఇమ్రాన్: 192) యొక్క స్థానం లభించును. మరల ఇలా తెల్పిరి: పై స్థితి మీ హృదయంలో నుండి వెలువడును. ఆ సమయంలో జీవరాశుల సృష్టి వ్యర్థమైనది కాదని తెలుసు కొందురు. అంతేగాకుండా ఈ సృష్టియే సృష్టికర్త యొక్క వాస్తవమునకు నిదర్శనముగా నిలుచును. తద్వారా ధర్మమునకు సహాయం చేయుటకు కావలసిన విజ్ఞానం, నేర్పు రెండు బహిర్గతమగును.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 66. ఎడిషన్ 1985. లండన్)

ఒక వైపు నేటి నూతన సమాజపు వర్గాన్ని ఈ విజ్ఞానం, వివేకంలే అల్లాహ్ తాలా నుండి దూరం చేస్తున్నవి. మరో వైపు అల్లాహ్ తాలా వీటికి అనుగుణంగానే మీరు అనుసరించినచో తన ఉనికిని గూర్చి తెలుస్తుందని తెలుపుచున్నాడు. అంతేగాకా అతడి సృష్టిని గూర్చిన వివరములు కూడ తెలియును. నేటి సామాజికులు దైవం లేడని వాదించెదరు. అల్లాహ్ తాలా వారికి ఎందుకు కనిపించడనగా వారి ఆధ్యాత్మిక కన్ను గ్రుడ్డిదైనది. మరియు వారి విజ్ఞతను, వివేకంను కేవలం ప్రపంచపు ప్రామాణికంగానే వినియోగించుచున్నారు. వారి దృష్టియంతయు కేవలం ప్రపంచము పైనే గలదు. వారు ధర్మము నుండి ఎందుకు దూరంగా ఉన్నారనగా వారి ధార్మిక మంతయు త్రుప్పు పట్టినది, పురాతణమైనది. ఈ విషయంలో వారికి అల్లాహ్ తాలా సహాయం ఏ విధముగా లభించదు. అంతే గాకా ఈ విషయాల వైపు వారు ఆలోచించరు, శ్రద్ధ చూపరు. మన కొరకు మన ధర్మమునకై పవిత్ర ఖుర్‌ఆన్ మాత్రమే గలదు. గ్రంథము ఎల్లప్పటికి విజ్ఞానం, వివేకంలతో నిండి యుండును. పవిత్ర ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో, అన్వేషణతో పఠించినచో ఆ పఠణము మన నిష్ఠాపరత వృద్ధి చెందుటకు కారణమగును. అంతేగాకా అల్లాహ్ తాలాను స్తుతించుటకు దోహద పడును. మానవుడు నిష్ఠాపరతలో వృద్ధి చెందినప్పుడే దైవంను వీక్షించగలడు. అనగా నిష్ఠాపరత దేవున్ని చూపించును. శోధించువారికి, నిష్ఠాపరతలో వృద్ధి చెందిన వారికి పర్వతముల ఎత్తుపల్లాలలో దేవుని ఉనికి లభించును. సముద్రములలో, నదులలో కూడ కనిపించును. చంద్రుడు, నక్షత్రాలలో, విశ్వపు అనేక గ్రహాలలో కూడ దేవుని ఉనికి కనిపించును. ఒక స్వచ్ఛమైన విశ్వాసి కేవలం తెలివి తక్కువతనం, వాదోప వాధనలతో ఏకీభవించ కుండా అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకొని అతని నుండి తేజస్సును పొందును. కావున ఉపవాసములలో మనము ఆ తేజస్సును పొందుటకు కూడ ప్రయత్నించవలెను. రమజాన్ యొక్క ముఖ్యోద్దేశం కేవలం శారీరక ఆహారంను తగ్గించి, ప్రాపంచిక వస్తువులను వాడకంను తగ్గించి, ఆధ్యాత్మిక ఆహారంను సేకరించడమే. ఇందులో కూడ మనము గతంలో కన్న అధికంగా ప్రయత్నములు కొనసాగించవలెను. ఈ విషయమును గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి, ప్రతి మానవుడు ఆత్మను పరిశుద్ధి చేసుకొనుటకు ప్రయత్నించవలెను. తమ మనస్సును పావనంగా మలుచుకోవలెను, తమ శక్తి సామార్థ్యములను కూడ పవిత్రమైనవిగా మలుచుకోవలెను. ఒక వేళ మనము మన శక్తి సామార్థ్యములతో సరైన విధముగా పనులు తీసుకోదల్చినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తెల్పినట్లు వాటినన్నింటిని ముందుగా పావనమైనవిగా మల్చుకోవలెను. ఈ నిష్ఠాపరతనే అల్లాహ్ తాలా మన నుండి ఆశించుచున్నాడు.

ఒకవేళ జమాఅత్‌లో చేరదలుచుకున్నచో, ఇస్లాంకు సేవ చేయదలుచుకొన్నచో ముందుగా దైవభీతిని మరియు పవిత్రతను అలవర్చుకోనుము, ఎందుకనగా ఇస్లాం సేవ కేవలం మాటలతో సాధ్యము కాదు. అందు కొరకు మనము దైవభీతి మరియు పవిత్రతను అలవర్చుకోవలసి యుండును. నేను మరల శ్రద్ధ కల్పించుచున్నాను, ప్రథమ ప్రస్తావనం వైపునకు మళ్ళెదను, సాబిరూ వరాబితూ (ఆలే ఇమ్రాన్: 120) అనగా సహనమును మరియు చరుకుదనంను ప్రదర్శించుము. ఏ విధముగానైతే శత్రువులు సరిహద్దు దాటకుండ రక్షణ కొరకు శత్రువులకు ధీటుగా సరిహద్దు ప్రాంతాలలో గుర్రములను ఏర్పాటు చేయుదురో, అదే విధముగా మీరు కూడ సంసిద్ధముగా నుండుము. సహనమును మరియు చరుకుదనంను ప్రదర్శించుము అనుదానిని వివరించుచు

ఇలా తెల్పిరి: శత్రువులను ఎదుర్కొనుటకు మరియు శత్రువులు దేశంలో చొరబాటుకు పాల్పడకుండా ఉండుటకు సరిహద్దు ప్రాంతములో గుర్రములను, సైన్యంను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదే విధముగా సైన్యం వలే మీరు కూడ సిద్ధముగా ఉండండి. శత్రువు హద్దులను దాటివేస్తు ఇస్లాంలో చొరబడి ఇస్లాంనకు తలవంపులు తెచ్చు విధముగా ఉండకుము. నేను ముందే తెల్పినాను ఒకవేళ మీరు ఇస్లాంనకు సేవలు, సహాయంను అందించాలని భావించుకున్నచో ముందుగా పవిత్రతను, దైవభీతిని అలవర్చుకొనుము. అప్పుడే మీరు దేవుని రక్షణలో, శరణంలో సురక్షితంగా ఉండెదరు. అల్లాహ్ తాలా యొక్క పటిష్టమైన రక్షణ కవచం వలే నుండు కోటలో మీరు ప్రవేశించెదరు. అప్పుడే మీరు సేవ చేయు భాగ్యమును, అదృష్టమును పొందగలరు. ఎప్పుడైతే మీరు అల్లాహ్ శరణంలోకి ప్రవేశించెదరో అప్పుడే మీకు ఇస్లాంకు సేవ చేయు భాగ్యం లభించును. ఎందుకనగా మీరు తమను తాము సంస్కరించుకొన్నారు. ఆపై నిష్ఠాపరతను కల్గియున్నారు. మరల ఇట్లనిరి. నేడు ముస్లింల పరిస్థితి ఎంతగా దిగజారి పోయినదో చూడుము. ఇతర జాతులవారు వీరిని తక్కువ చేసి చూస్తున్నారు, అసహ్యించు కొనుచున్నారు. ఇట్టి పరిస్థితులలో మీరు ఒక వేళ మీరు మనో ధైర్యంను కోల్పోయినచో, ఆత్మ విశ్వాసంను వీడినచో మీకు నాశనం తప్పదని భావించుము. మీరు మీ ఆత్మలను దైవదూతల శక్తి మీలో ప్రవహించే అంతగా పరిశుద్ధ పరుచుకోవలెను. అవి సరిహద్దు ప్రాంతపు రక్షణకై నియమించిన గుర్రముల వలే దృఢముగా యుండవలెను. అల్లాహ్ తాలా అనుగ్రహం ఎల్లప్పుడు సత్యసంపన్నులు, దైవజనులపైనే అనుగ్రహింపబడును. ఇస్లాంనకు మచ్చుతెచ్చు విధముగా మీ గుణగణాలు, ప్రవర్తనలు ఉండకూడదు. చెడ్డవారి వలన, ఇస్లాం బోధనలకు అనుగుణంగా నడుచుకోనివారి వలన ఇస్లాంకు తలవంపులు ఎదురవును. ఒక ముస్లిం మద్యపానం సేవించి ఎక్కడ పడితే అక్కడ తుళ్ళుతు, పడుచు వాంతులు చేసుకుంటు, తలపాగ మెడకు చుట్టుకొని, మోరీలపై, దుర్గంధపు మురికి కాలువలపై పడుకుంటు, పోలీసులతో తన్నులు తింటూ ఉంటే వారిని చూసి హిందువులు, క్రైస్తవులు పరిహసించెదరు. అతని ధర్మ విరుద్ధమైన ఈ చర్యలు కేవలం అతనిని హేళనకు గురి చేయడమే కాకుండా ఇస్లాంను కూడ పరోక్షముగా హేళనకు గురి చేయును. ఇస్లాంనకు ఈ విధముగా తలవంపులు వస్తున్నాయి.

నేడు కొందరు ముస్లింలు కొన్ని గ్రూపులుగా విడిపోయి ఇస్లాం నామమున విధ్వాంసంను సృష్టిస్తున్నారు. చెడు కార్యకలాపాలు చేపట్టుచున్నారు. ఎవరు కూడ వీరు కొందరు వ్యక్తులే అని భావించరు. లేదా కొన్ని వర్గీయుల వారని భావించరు. వారు ఇస్లాంనకు తలవంపులు తెస్తున్నారు. అందువలన ఇస్లాం భోదనలే ఈ విధముగా ఉన్నాయని కొందరు ఇస్లాంపై నిందలు వేయుచున్నారు. ఇస్లాం నామముతో చేయు ఏ కార్యమైన, అది ఎవరు చేసిన మొత్తానికి వాటి వలన ఇస్లాం వ్యతిరేకులకు, ధర్మ విరుద్ధులకు ఇస్లాంపై వ్రేలు చూపుటకు అవకాశంను కల్పించినట్లగును. మరల వారిట్లనిరి. ఇలాంటి వార్తలు, విశేషాలు చదివినప్పుడు, జైలు నివేదికలు చదివినప్పుడు నాకు చాలా భాద కల్గుతుంది. ముసల్మానులు ఇంతగా చెడు కార్యకలాపాలలో మునిగినందుకే దైవాగ్రహంనకు గురి అవుచున్నారు. వీరు సన్మార్గమును ప్రక్కన పెట్టుకొని తమ చెడు కార్య కలాపాల వలన తమకు నష్టమును చేకూర్చుకోకుండా ఇస్లాంను కూడ నవ్వుల పాలు చేయుచున్నందుకు నా హృదయం ఆవేదన చెందుతుంది. మరల ఇట్లనిరి, నేను ఈ విషయమును ప్రస్తావించుటలో గల ముఖ్యోద్దేశము ఏమిటనగా, ముసల్మానులు ముస్లింలుగా చెప్పుకొనుచు అయిష్టమైన, నివారించబడిన కార్యకలాపాలకు బానిసలై తమను తాము అనుమాన ప్రదంగా చేసుకుంటు, ఇస్లాంను కూడ అనుమానించ తగినట్లు చేయుచున్నారు. కావున ధర్మవిరోదులు అభ్యంతరం వ్యక్తపర్చునట్లుగా మీ నడవడికను నడుచుకొనకుము, వాస్తవానికి వారు మీపై గాకుండా మీ ద్వారా ఇస్లాంపై అభ్యంతరం వ్యక్తం చేయదలిచినారు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 77-78. ఎడిషన్ 1985, లండన్)

మరల దైవభీతిలోని సున్నిత అంశాలను గూర్చి వివరించుచు వారు (అ) ఇట్లనిరి, దైవభీతిలో చాలా సున్నిత అంశాలు గలవు. చెడు గుణాలు అనగా గర్వము, స్వార్ధం, తమను తామే పొగడుకోవటం, తమ ఘనతను తెలుపుకోవడం. నిషేధిత ధనం మొదలగునవి అన్నియు గలవు. మరల ఇట్లనిరి, చెడు అలవాట్లు , స్వార్ధం, నిషేధిత ధనం మొ॥నవి చెడు స్వభావాల నుండి రక్షించుకొనుటయే దైవభీతి. సద్గుణములు చూపు వారికి వారి శత్రువులు కూడ మిత్రులుగా మారును. అల్లాహ్ తాలా "ఇద్ఫ ఉ బిల్లతి హియ అహ్సను" అని తెల్పినాడు. ఈ ఉపదేశములు ఏమని భోధించుచున్నవో ఒక్క సారి ఆలోచించండి. ఒక వేళ ఎవరైన మనలను దూషించినచో వారి దూషణలకు కూడ దూషణల ద్వారనే సమాధానం చెప్పకుండా సహనంను పాటించవలెనని అల్లాహ్ తాలా ఈ ఉపదేశముల ద్వారా మనకు ఆదేశించడ మైనది. అందుకు ప్రతిఫలంగా నీ వ్యతిరేకులు కూడ నీ ఔనత్వమును కొనియాడుదురు. వారి తప్పుడు భావనల వలన వారు సిగ్గు పడుచు తమ పొరపాట్లకు ప్రాయశ్చిత్తంను వేడుకొందురు. వారికి నీవు ప్రతీకారంగా ఇచ్చే శిక్ష కన్న ఇదియే అతి భంయకరమైన శిక్ష అగును. మరల ఇట్లనిరి. ఒక వ్యక్తి తలచుకొన్నచో ఒకరిని మరణపు అంచుల వరకు చేర్చును, కాని మానవతా దృక్పథం దృష్ట్యా దైవభీతి ఆశయం ఇది కాదు. సద్గుణములు ఎంతగా ఇతరులను ప్రభావితం చేయుననగా దుష్టుడిపై కూడ తన ప్రభావం చూపును. ఒకరు ఎంతో గొప్పగా చెప్పిరి.

"లుత్ఫ్ కున్ లుత్ఫ్ కె బేగాన షుద్ హల్క బగోష్"

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 81. ఎడిషన్ 1985. లండన్)

దయా ప్రపూర్ణతతో మసలుకొన్నచో పరులు కూడ నీ చెంతకు చేరెదరు. మానవుడు పవిత్రతలో, సత్కార్యములో ముందుండ వలెనను విషయం వైపు శ్రద్ధ చూపుచు మరల వారు (అ) ఇట్లనిరి. మనము గమనించవలసిన ముఖ్యమైన విషయం ఏమనగా మానవుడు పవిత్రతలో, దైవభీతిలో ఎల్లప్పుడు ముందుండుటకు ప్రయత్నించవలెను. మరియు సన్మార్గుల మార్గమును ఎంచుకోవలెను. అప్పుడే ఏదైనా సాధించగలడు. "ఇన్నల్లాహ లా యుఘయ్యిరు మా బిఖౌమిన్ హత్తా యుఘయ్యిరు మా బి అన్ ఫుసికుం" తమను తాము మార్చుకోనంత వరకు అల్లాహ్ తాలా ఏ జాతిని కూడ మార్చలేడు. అనవసరంగా ఏవేవో ఊహించుకొని, దేవుని పట్ల చెడు అభిప్రాయంను కల్గి యుండడం వ్యర్ధమైన ప్రక్రియే. అన్నిటికన్న ఉత్తమమైన ప్రక్రియ ఏమిటనగా ప్రజలు తమ ప్రయత్నాలను వీడి కేవలం అల్లాహ్ తాలా వైపు మ్రొగ్గు చూపుతు, నమాజ్‌లు సల్పుచు, జకాత్ చెల్లించుచు, చెడు పనుల నుండి దూరముంటూ, చెడు లక్షణాలను పూర్తిగా వీడవలెను. అదే విధముగా ఇతరుల హక్కులను హరించుటను వీడి, చెడు కర్మలు వదిలి, దుర్మార్గాపు, దుష్టత్వపు చేష్టల నుండి దూరం ఉండవలెను. మరల ఇలా తెల్పిరి: కొన్ని సందర్భాలలో ఒక్కరు చేసిన తప్పుడు పని వలన అతని గృహస్థులు, మరి కొన్ని సందర్భములలో పూర్తి గ్రామామే నాశనం అయినట్లు ఆధారాలు కూడ గలవు. కావున నాశనం చేయు చెడులను వీడుము. ఒకవేళ మీ పొరుగు వారు మీ పట్ల చెడు అభిప్రాయంను కల్గి యున్నచో ముందుగా మీరు వారి చెడు అభిప్రాయంను దూరం చేయుము. మరియు అతనికి నచ్చజెప్పుము. మానవుడు ఎప్పటి వరకు నిర్లక్ష్యంను వహించును. మరల ఇట్లనిరి, కష్టాలు రాకముందే చేయు దు:ఆలు స్వీకరించ బడుతాయని హదీసులలో గలదు. ఎందుకనగా కష్టాలలో, బాధలలో మునిగిన ప్రతి వ్యక్తి అల్లాహ్ తాలాను ఆశ్రయించుతు దు:ఆలు చేయును. సుఃఖ సంతోషాలలో తూగుతున్న సమయంలోనే దు:ఆలు చేయు వారు అదృష్ఠ వంతులు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 262-263. ఎడిషన్ 1985. లండన్) కావున ఇటువైపు మనము శ్రద్ధను చూపవలెను.

మరల వారు ఇట్లనిరి, వాస్తవం ఏమిటనగా నిష్ఠాపరత యొక్క శక్తి ప్రభావం ఇతరులపై కూడ చూపుతుంది. మరియు అల్లాహ్ తాలా సత్యవంతులను ఏనాడు వృధా చేయడు. మరల ఇట్లనిరి, నేను ఒక పుస్తకంలో ఈ విధముగా చదువినాను, హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాధిర్ జీలాని గారు చాలా పేరు ప్రఖ్యాతలు గాంచిన వారు. వారి ఆత్మ చాలా పరిశుద్ధమైనది. ఒకసారి వారు వారి తల్లితో ప్రపంచము పట్ల నాకు ఎలాంటి ప్రీతి లేదని, తనకు మనశ్శాంతి, సంతృప్తి లభించు ఏదైనా వృత్తిని ఎంచుకుంటానని తెలిపినారు. అందుకు వారి తల్లి తన కుమారుడు తనకు ఏవిధముగా సహాయ పడలేడని గ్రహించి, అతని నిర్ణయమును స్వీకరించి అతనిని పంపించుటకు సిద్ధమయ్యెను. వెంటనే గృహములోకి వెళ్ళి ఆమే ప్రోగు చేసిన 80 దిర్‌హములను బయటకు తీసుక వచ్చి షరియత్ ప్రకారం వాటిని పంచుతు, 40 దిర్‌హములు నీవి, 40 దిర్‌హములు నీ సోదరునివి అని నచ్చజెప్పి, వారికి వచ్చిన 40 దిర్‌హములను వారి చొక్క లోపలి భాగంలో ధరించిన దుస్తువుకు లోపలి భాగంలో మరో గుడ్డ ముక్కను జోడించి కుట్టి వేసినది. ఆపై సురక్షిత ప్రాంతమునకు వెళ్ళిన పిదప వీటిని తీసుకొని అవసరమునకు అనుగుణముగా ఖర్చు చేసుకొమ్మని నచ్చజెప్పిరి. హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ గారు తమ తల్లితో ఏదైన హితోపదేశం చేయమని వేడుకొనగా. అందుకు వారి తల్లి గారు కుమారుడా! నీవు ఎప్పుడు కూడ అసత్య మాడకూడదు. ఇందులోనే చాలా శుభములు గలవని వారికి హితోపదేశం చేసిరి. ఈ హితోపదేశం వినిన తదుపరి వారు ఒక అడివి దారి గుండా ప్రయాణించు చుండిరి. ఆ అడివిలో గజ దొంగల ఒక ముఠా ఉండేది, ఆ మార్గం గుండా వచ్చి పోయేవారిని ఆ ముఠా దోచుకునేది. దూరం నుండే వారి దృష్ఠి అబ్దుల్ ఖాదిర్ గారిపై పడినది. సమీపంనకు చేరుకోగానే ఆ ముఠాకు వారు ఒక గొంగళి కప్పుకున్న సాధువులా కనిపించెను. ఆ ముఠాలో ఒకరు నవ్వుచు నీ వద్ద ఏమి యున్నదని? ప్రశ్నించిరి. వారు కొద్ది సమయం పూర్వమే వారి తల్లి నుండి అబద్ధములాడకూడదు అనే హితోపదేశంను విని వచ్చినందున, ఆ హితోపదేశం వారి మేధస్సులో ఉన్నందున వెంటనే వారు నా వద్ద 40 దిర్‌హములు ఉన్నాయని, తమ తల్లి గారు వాటిని తమలో దుస్తువులో జేబు వలే కుట్టి భద్రపర్చినదని సమాధానం ఇచ్చిరి. ఆ సమాధానం వినిన ఒక ముఠా సభ్యుడు ఈ బాలుడు తమతో పరిహాసం చేయుచున్నాడని భావించెను. ఇంతలో మరొకరు ప్రశ్నించగా మరల వారు అదే సమాధానం నిచ్చిరి. ఇలా అడిగిన ప్రతి దొంగకు ఇదే సమాధానం నిచ్చెను. చివరికి ఆ ముఠా సభ్యులు వారిని తమ నాయకుడి వద్దకు తీసుక వెళ్ళి, ఈ బాలుడిని ఎన్ని సార్లు ప్రశ్నించినను ఒకేలా సమాధానం ఇస్తున్నాడని తెలుపగా, ఆ ముఠా నాయకుడు ఆ బాలుడి దుస్తువులను విప్పి చూడమని ఆదేశించెను. ఆ ముఠా సభ్యులు వారి దుస్తువులను విప్పి చూడగా వాస్తవంగా 40 దిర్‌హములు

వారికి లభించెను. దాంతో వారు ఆశ్చర్యమునకు గురై ఈ బాలుడు ఎంటి ఇలా నిజాన్ని చెప్పినాడు? మేము గతంలో ఎన్నడు ఇలాంటి ఏ వ్యక్తిని చూడలేదని వారు ఆలోచించుకోసాగిరి. అందుకు ఆ ముఠా నాయకుడు వారితో మీరు ఇలా ఎందుకు సత్యమును పలికినారని ప్రశ్నించగా, వారు నేను దైవ మార్గములో ధర్మ అన్వేషణకు వెళ్ళుచుండగా, నన్ను సాగనంపుచు మా తల్లి గారు ఎప్పుడు అబద్ధము ఆడకూడదని నాకు హితోపదేశించిరి, ఇది నా మొదటి పరీక్ష, నేను ఎందుకు అబద్ధమాడెదను అని వారు సమాధానంను ఇచ్చిరి. ఈ సమాధానం వినిన ఆ ముఠా నాయకుడు రోదిస్తు, నేను ఏనాడు కూడ అల్లాహ్ తాలా ఆజ్ఞను పాటించలేదని ఆవేదన చెంది, తన ముఠా సభ్యులను ఉద్దేశించి మాట్లాడుచు, వీరి సంభాషణ, వీరి ధైర్యం రెండు నన్ను నిస్సహాయున్ని చేసినవి. నేను ఇప్పుడు మీతో ఉండలేను, నేను ప్రాయశ్చిత్తం చేసుకొనుచున్నానని తెలిపెను. ఆ ముఠా నాయకుని మాటలు విన్న మిగితా దొంగలందరు కూడ ప్రాయశ్చిత్తం చేసుకొనిరి.

(మల్ఫూజాత్ సంపుటి1, పుట 79,80. ఎడిషన్ 1985. లండన్)

కావున ఈ సంఘటన కూడ మనలను మన స్థితి గతులను పరీక్షించుటకు దోహదం చేయును. మనము కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఎందుకు విశ్వసించినామనగా, ధర్మము పాడైపోయినది, ఇస్లాం బోధనలపై ఆచరించువారు ఎవరు లేరని మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినాము. ఒకవేళ ఇస్లాం బోధనలకు అనుగుణంగా నడుచుకో దలచినచో మసీహ్ మౌవూద్‌ను విశ్వసించుమని తెలపినందునే మనము విశ్వసించినాము. ఆ తదుపరి మనము మన చెడులను వీడామా?. అబద్ధం ఒక చెడు అలవాటు, అది చూడడానికి సాధరణంగా కనిపించినను చాలా ప్రభావంను కల్గి యుండును. ఒకవేళ ఒక్కొక్కరిని ఈ ప్రమాణికంగా పరిశీలించినచో చాలా వరకు జనం ఈ చెడు అలవాటుకు బానిసలై యున్నారని తెలియును. కావున దైవభీతి మరియు ప్రతిజ్ఞ యొక్క లక్ష్యం కేవలం మనము ఈ చెడుల నుండి దూరం ఉండడమే. ఇచట ఆసీనులైన వారిలో చాలా వరకు ధర్మము కొరకు వలస వచ్చినారే, వారికి తమ దేశంలో ధర్మము ప్రకారం ఆచరించుటకు అనుమతి లేకుండెను. స్వాతంత్రముగా తమ ధర్మమును బహిర్గతము చేసుకో లేకుండిరి. కావున పాశ్చాత్య దేశాలలో నివసించే మనము చాలా వరకు జాగ్రత్తలు తీసుకోవలెను. మన ఏ చర్య కూడ, ఎలాంటి చిన్నపాటి అసత్యమునకు కారణము కాకూడదు. అంతేగాకుండా ఎలాంటి తప్పుడు ప్రయోజనాలను పొందాలని కూడ ప్రయత్నించరాదు. కావున దైవభీతిని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా నడుచుకొనుటకు ప్రయత్నించుము.

మరల వారు అల్లాహ్ తాలా ప్రసాధించిన శక్తి సామర్థ్యములను న్యాయ బద్ధముగా ఉపయోగించు విధానమును, వాటిని సక్రమంగా ఉపయోగించిన పిదపయే మానవుని పెరుగుదల జరుగును అనే అంశం వైపు శ్రద్ధ చూపుతు ఇట్లనిరి. అల్లాహ్ తాలా మనకు శక్తి సామర్థ్యములన్ని వృధా చేయుటకు ఇవ్వలేదు. వాటిని సరైన విధానంలో ఉపయోగించినప్పుడే వాటికి, మనకు ఇరువురికి లాభం, మరియు వ్యక్తిత్వ పెరుగుదలలో అవి దోహద పడుతుంటాయి. వాటిని న్యాయ బద్ధముగా ఉపయోగించవలెను. వాటిని సరైన సమయంలో ఉపయోగించినచో వాటి శక్తి సామర్థ్యములు అధికమవును. ఆ శక్తులను పెంచుకో దలచినచో, వాటి నుండి ప్రయోజనం పొందదలచినచో, వాటిని సురక్షితంగా కాపాడ దల్చినచో వాటిని సరి అయిన మార్గంలో ఖర్చు చేయవలెను. మరల ఇట్లనిరి. అందుకే ఇస్లాం బాహ్య శక్తులను, కన్నుల మొదలగు వాటిని తొలగించు బోధనలు బోధించకుండా “ఖద్ అఫ్‌లహుల్ మోమినూన్” ప్రకారం వాటి ప్రయోజనాత్మకమైన ఉపయోగాలను మరియు ఆత్మ శుద్ధి చేయించు విధానాలను తెలిపెను. మరల ఇట్లనిరి, అంతేగాకా దైవ జనుడి జీవిత చిత్రమును చిత్రీకరించి చివరిలో వారికి లభించే పుణ్యఫలంను గూర్చి “వ ఉలాయిక హుముల్ ముఫ్లిహూన్” అని తెలిపెను. అనగా ఎవరైతే నిష్ఠాపరతను అవలంభించుచు, అదృశ్య శక్తులపై విశ్వాసంను కల్గి, క్రింద పడుచున్న నమాజ్‌ను నిలుపుకొనువారని అర్థం. దేవుడు ప్రసాధించిన వాటిలో నుండి దాన ధర్మాలు చేయుచు, నమాజ్‌లో ఆలోచనలు కల్గినప్పుడు మరల దైవ ధ్యానంలో నిమగ్నమై వారి ఆలోచనలను దూరం చేసుకొనుచు, లేదా అసలు నమాజే చదువవలెనన్న ఆలోచన లేకున్నను నమాజ్ సమయంలో తమను తాము సంస్కరించుకొని నమాజ్‌లను సమయాను కూలంగా సల్పుటకు శ్రద్ధ చూపించేవారు మాత్రమే సాఫల్యమును పొందెదరు. దేవుడు ప్రసాదించిన వాటిలో నుండే ధాన ధర్మాలు చేయుదురనగా, అల్లాహ్ తాలా వారికి సంపదను, ధనంను ఇచ్చెను. వారు అందులో నుండే దైవ మార్గములో ఖర్చు చేయుదురు. మరల వారు ఇట్లనిరి, తమను తాము ఆపదలోకి నెట్టుకొనుచు, ఎలాంటి అనుమానాలకు చోటు ఇవ్వకుండ, గత, నేటి దైవగ్రంధాలను అన్నింటిని విశ్వసించుతారు. చివరికి వారు ఈ విషయంలో ఒక పటిష్ఠ నమ్మకంను కూడ కల్గి యుంటారు. రాబోవు విషయాలను వారు విశ్వసించినప్పుడు వారికి పటిష్ఠమైన నమ్మకం కూడ ఏర్పడుతుంది. ఇలాంటి వారే మార్గదర్శనం పొందువారని తెలుపడమైనది. ఇలాంటి వారు సమాంతరంగా ముందుకు కొనసాగు ఒక అతి స్పష్టమైన మార్గములో ప్రయాణం చేయుచుండును. దీని ద్వారనే వారు చివరికి విజయమును పొందెదరు. కావున వీరే విజయోత్సవమును చవి చూసెదరు. వీరే వారి గమ్య స్థానం వరకు చేరుకుందురు. అన్ని రకాల ఆపదల నుండి విముక్తి పొందెదరు. అందువలనే అల్లాహ్ తాలా మనకు ప్రారంభము నుండే నిష్ఠాపరతను గూర్చి బోధించి మనకు నిష్ఠాపరతకు చెందిన అనేక అంశాలను గూర్చి తెలుపు ఒక దైవ గ్రంధమును అనుగ్రహించినాడు. అనగా నిష్ఠాపరతను గూర్చిన అనేక ఉపదేశాలను మనకు అందించెను. కావున మన జమాఅత్ సభ్యులందరు ప్రపంచ భాదల కన్న అధిక బాధతో మనలో ఈ నిష్ఠాపరత ఉన్నదా? లేదా? అని పరిశీలించుకోవలసిన అవసరం ఎంతైనా గలదు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 35. ఎడిషన్ 1985. లండన్)

మరల అల్లాహ్ తాలా భయమును గూర్చి తెలుపుతు ఇట్లు తెల్పెను, మానవుని వాక్కు, ఆచరణ ఎంత వరకు అనుగుణంగా ఉన్నాయో చూచుకొనుటలోనే అల్లాహ్ పట్ల మానవునికి ఎంత భయం ఉన్నదో తెలియును. ఏమి మాట్లాడుచున్నాడు, ఏమి ఆచరించుచున్నాడు. వాటిలో పరస్పర సంబంధాలు ఏమైన ఉన్నాయా? లేవా? చూసుకోవాలి. అతని ఆచరణ, అతని వాక్కు రెండింటికి పోలికలు లేనప్పుడు అతడు దైవాగ్రహంనకు గురి అవుతున్నాడని గ్రహించవలెను. ఎవరి హృదయం మలినంగా యుండునో వారి మాటలు ఎంతటి రమణీయంగా నున్నను అట్టి హృదయమునకు దైవ సన్నిధిలో ఏమాత్రం విలువ లేదు. ఒక వేళ మన హృదయం మలినంగా యుండి, ఆచరణలు దైవాదేశాలకు అనుగుణంగా లేనిచో మనము ఎన్ని సత్కార్యములు చేసినను ఎలాంటి ప్రయోజనం కలుగదు. పైగా దేవుని కోపానికి గురి అవుతాము. అల్లాహ్ తాలా అందరిని కాపాడు గాకా! కావున నా సమాజం తెలుసుకోవలసినది ఏమనగా మీలో విత్తనాలు విత్తింప జేసుకొనుటకు మీరు నా సన్నిధిలోకి వచ్చారు. తద్వారా అవి ఫలములిచ్చు వృక్షములుగా మారును. కావున ప్రతి ఒక్కరు గమనించుకోవలసినది ఏమనగా అతని అంతర్మధనం ఎలా ఉన్నది? అతని బాహ్యం ఎలా ఉన్నది?. ఒకవేళ మన జమాఅత్ వారిలో కూడ (దేవుడు అలా చేయకుండా కాపాడును గాకా!) మనసులో ఒకటి, బయట ఒకటి ఉన్నచో వారి అంతిమ ఫలం సవ్యంగా ఉండదని గుర్తుంచుకోవాలి. ఒక సమాజంనకు చెందిన వారి హృదయం భక్తితో ఖాళిగా ఉండి, కేవలం మాట పూర్వకంగా వాగ్దానాలు చేయుచున్నచో అట్టి వాగ్దానాలకు దైవ దృష్టిలో ఎలాంటి ప్రాధన్యత ఉండదు. పైగా అట్టి వారిని అల్లాహ్ తాలా పట్టించుకోడు కూడ. బదర్ యుద్ధంలో విజయం చేకూర్చునని అల్లాహ్ తాలా భవిష్య వాణి చేసినాడు. బదర్ యుద్ధంలో విజయం చేకూరుతుందని అందరు విశ్వసించ సాగిరి. నేను విజయమును చేకూర్చెదనని అల్లాహ్ తాలా వాగ్దానం చేసినను మరో ప్రక్క హజ్రత్ ముమమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు రోధించుతు దు:ఆ చేయసాగిరి. హజ్రత్ అబూబకర్ (ర) గారు ఆ దృశ్యంను చూసి అన్ని విధాలుగా సహాయం చేయుదునని అల్లాహ్ తాలా వాగ్దానం మనకు తోడు ఉండగా మళ్ళీ ఇలా రోధించ వలసిన అవసరం ఎందుకు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని ప్రశ్నించగా, అతనికి ఎవరి అవసరం లేదు. అనగా అతని వాగ్దానంలో మరేదైన గుప్త నిబంధనలేమైన ఉండవచ్చునని వారు (స) సమాధానం నిచ్చిరి.

(మల్ఫూజాత్ సంపుటి1, పుట 11. ఎడిషన్ 1985, లండన్)

కావున మనము కూడ ఈ విషయంలో చాలా ఆందోళన చెందవలసిన అవసరం గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కూడ అల్లాహ్ తాలా విజయమును గూర్చిన అనేక వాగ్దానాలు చేసెను. కాని మనము అందులో భాగసామ్యులము కావలెనన్న మనలను మనము పరీక్షించుకోవలసిన అవసరం ఎంతైన గలదు.

మరల వారు ఇలా తెల్పిరి: మన జమాఅత్ వారి కొరకు ప్రత్యేకించి దైవభీతి చాలా అవసరం. అవతార పురుషునిగా వాగ్దానం చేసిన వ్యక్తితో, అతని బైఅత్ పరంపరతో అనుబంధము కల్గి యున్నందు వలన ప్రత్యేకించి మనందరికి దైవభీతి చాలా అవసరం. తద్వారా వారు ఎలాంటి విద్వేషాలకు లోనైనను, అన్యారాధనలకు గురి అయినను. లేదా మరే విధమైన చెడుకు బానిసలైనను వారందరు విముక్తి పొందెదరు. అవన్నియు వంశపారంపర్యంగా వచ్చుచున్న జబ్బులు. కాని వారు ఇప్పుడు అవతార పురుషునిగా వాగ్దానం చేసిన మహా మహునితో అనుబంధమును కల్గి యున్నారు. కేవలం వారి జబ్బుల నుండి, కష్టాల నుండి శాశ్విత విముక్తి పొందుటకు మాత్రమే వారందరు నేడు వారితో అనుబంధమును ఏర్పర్చు కున్నారు. మరల వారు ఇలా తెల్పిరి: ఎవరైన అనారోగ్యమునకు గురి అయినపుడు, అది చిన్నదైనను పెద్దదైనను అందుకు మందులు తప్పకుండా వాడవలసి యుంటుంది. వైద్యం కొరకు బాధను, ఔషధమును సేవించనిచో ఆరోగ్యము కుదుటపడదు. ఒక చిన్న పాటి నల్ల మచ్చ ముఖంపై వచ్చినచో ఈ మచ్చ పెరుగుతూ, పెరుగుతూ మొత్తము ముఖంనే నల్లగా మార్చుతుందో, ఏమో? అని మానవునికి ఆవేదన కలుగును, అదే విధముగా మానవుని పాపపు మచ్చ కూడ ఆ చిన్న నల్ల మచ్చ వలే ప్రభావితం చేయును. పాపపు మచ్చ కూడ ఒకటి ఉంటుంది. అది నేరుగా హృదయంపై ప్రభావం చూపుతుంది. తమ బలహీనతల, తమ పాపముల ఒక నల్ల మచ్చ కూడ హృదయంలో ఉంటుంది. మరల ఇట్లనిరి, చిన్న చిన్న పాపములే చివరికి పెద్ద పెద్ద పాపాలకు దారి తీయును. ఒకవేళ చిన్న చిన్న పాపములను, తప్పిదాలను మానవుడు పట్టించుకోనిచో, ఇవి చిన్నవే కదా అని వాటిని సంస్కరించుటలో అలసత్వం వహించినచో, వాటి నిర్మూలనకు పూర్తి స్థాయిలో ప్రయత్నములు

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian
బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 14 July 2016 Issue No.19

MANAGER
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

చేయనిచో, అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరించ కుండా, దైవభీతిని స్వీకరించ కుండా, వాటి నుండి తమను తాము రక్షించుకోని పక్షంలో ఈ చిన్న చిన్న పాపములే పెరిగి పెద్దవగును. (మల్ఫూజాత్ సంపుటి1, పుట 10. ఎడిషన్ 1985, లండన్) ఈ చిన్న చిన్న మచ్చలే చివరికి ముఖమునంతయు నల్లగా మార్చుతు చివరికి మానవున్నే నల్లగా మారుస్తాయి.

అల్లాహ్ తాలా మనకు ఈ రమజాన్ మాసములో ప్రత్యేక పరిసరాల దృష్ట్యా అల్లాహ్ తాలా ఆదేశాను సారంగా దైవభీతిని అలవర్చుకొను అవకాశంను కల్పించుగాకా! అన్ని రకాల చెడుల నుండి రక్షించుకొనుచు అల్లాహ్ అనుగ్రహంను పొందుటకు ఆచరణలు కొనసాగించుతు ఈ పవిత్రమైన మాసంలో పాపములన్నింటి నుండి పవిత్రులమై, మరల పాపపు జీవితము వైపునకు అడుగులు వేయకుండా ఉండే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ సభ్యులలో మనలను చేర్చుము గాకా! అల్లాహ్ తాలా మనందరికి ఈ అవకాశంను కల్పించు గాకా!

నమాజ్‌ల తదుపరి నేను రెండు (అంత్యక్రియ) జనాజ నమాజులను చదువించెదను. అందులో ఒకరిది ప్రత్యక్షమైనది, మరొకరిది పరోక్షమైనది. ప్రత్యక్ష జనాజ నమాజ్ గౌ॥ తాహిర హమీద్ భర్త క్రీ॥శే॥ అబ్దుల్ గారిది. వీరు కావేటరి యు.కే కు చెందినారు. అనారోగ్య కారణం వలన వీరు జూన్ 8న 60 సంవత్సరాల వయస్సులో పరమ పదించిరి. "ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్". వీరి స్వస్థలం పాకిస్తాన్ కు చెందిన జీహ్‌లం. వీరు 2001 లో యు .కే కు వలస వచ్చిరి. చాలా ఉత్తమురాలు. క్రమం తప్పకుండా నమాజ్‌ను సల్పేవారు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానంను చూపేవారు. వారు తమ సంతానంనకు కూడ సరైన శిక్షణను ఇచ్చిరి. అంతేగాకా వీరు తమ సంతానాన్ని ఖిలాఫత్ అహ్మదియ్య, జమాఅత్ వ్యవస్థతో కూడ అనుసంధానం చేసిరి. వీరు ప్రత్యేకించి నమాజ్‌ల వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చేవారు. అల్లాహ్ తాలా అనుగ్రహంతో వీరు వసియ్యత్ వ్యవస్థలో బాగస్వాములు, వీరు తమ కుటుంబములో 5 గురు కుమార్తెలను, ఒక కుమారుడిని, తమ తల్లిని వీడి వెళ్ళిరి. అల్లాహ్ తాలా వీరికి పరలోకంలో ఉన్నత స్థాయిని అందించును గాకా!

రెండవ జనాజ గౌ॥ హమీద్ అహ్మద్ తండ్రి గౌ॥ షరీఫ్ అహ్మద్ అమరులు గారిది, వీరు జిల్లా అటక్ , పాకిస్తాన్‌కు చెందిన వారు. వీరిని జూన్ 8 న 2016న 63 సంవత్సరాల వయస్సులో అహ్మదీయ వ్యతిరేకులు మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతములో వారి గృహము ఆరు బయటే కాల్చి చంపగా అమరత్వంను పొందిరి. "ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్".

అందిన సమాచారం ప్రకారం జూన్ 4న హమీద్ గారు జొహర్ నమాజ్ చేసుకొని తమ గృహమునకు మోటర్ సైకిల్ పై వచ్చి, గేటు తెరుచుటకు హారన్ మ్రోగించగా వారి కుమార్తె గేటు తలపులు తీయుటకు బయటకు వస్తున్న సమయంలోనే గుర్తు తెలియని కొందరు వ్యక్తులు వీరికి అతి సమీపంలో చేరుకొని వారిపై కాల్పులు జరిపిరి. హమీద్ గారికి ఒక బుల్లేట్ ముఖం కుడి బాగం నుండి వెనుక తల భాగం ద్వారా బయటకు దూసుక వెళ్ళడం ద్వారా వారు అక్కడికక్కడే పరమపదించిరి. "ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్".

క్రీ॥శే॥ అమరుడి వంశంలో అహ్మదియ్యత్ వారి తాత గారైన మియా ముహమ్మద్ అలి, జన్మస్థలం లోరివాలా, జిల్లా గుజ్రాన్ వాలా ద్వార వ్యాపించినది. వీరు 1923 లో రెండవ ఖలీఫా గారి హస్తములపై స్వయంగా బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. ఈ అమరుడు 1953వ సం॥లో గ్రా॥ లోరివాలా, జిల్లా గుజ్రాన్ వాలాలో జన్మించిరి. ఆ గ్రామములోనే వారు 12 వరకు విద్యాభ్యసం కొనసాగించిరి. ఆ తరువాత సంజూవల్ ఫ్యాక్టరి అటక: లోనే ఉధ్యోగం ప్రారంభించిరి. ఉధ్యోగం చేస్తూనే వారు డిగ్రిని పూర్తి చేసి, ఆ తరువాత డి.ఎచ్. ఎం.ఎస్ ను కూడ పూర్తి చేసి ప్రాక్టికల్ ప్రారంబించిరి. 26 సం॥ ఉద్యోగం చేసిన పిదప పదవి విరమణ పొందిన పిదప అటక్ పట్టణములోనే హొమియోపతి క్లినిక్‌ను ప్రారంభించిరి.

అమరుని వివాహం 1982తో గౌ॥ అమతుల్ కరీం తండ్రి గౌ॥ బషీర్ అహ్మద్ గారితో జరిగినది. వీరు రబ్వాకు చెందిన వారు. వీరి బట్టల దుకాణం "రబ్వా క్లాత్ స్టోర్" నామముతో చాలా ప్రసిద్ధి గాంచినది. అమరుని శ్రీమతి కూడ అనారోగ్య కారణంగా 4 సం॥ క్రితమే పరమ పదించిరి. అమతుల్ కరీం గారు అటక్‌లోని ప్రభుత్వ కళాశాలలో లేక్చరర్‌గా పని చేసినారు. అమరులు చాలా సుగుణాలు గల వారు. ఇస్లాం ప్రచారం చేయుటలో, అతిథి మర్యాదలలో మానవత దృక్పధంలో, పేదలకు సహాయం అందించుటలో అధికారులతో వినమ్రతతో మసలుకొనుటలో చాలా ముందుండేవారు. ప్రచారంలో ప్రావిణ్యతను గలవారు. నిర్ణయిత చందాలే గాకా ప్రోత్సాహక చెందాలు చెల్లించడంలో కూడ ఎల్లప్పుడు ముందుండేవారు. సంజూవాల్ ఫ్యాక్టరిలో పని చేస్తున్న సమయంలోనే తన ఒక మిత్రునిని బైఅత్ చేయించిరి. ఆ తరువాత ఆ వ్యక్తి కుటుంభమంతయు జమాఅత్‌లో చేరిపోయినది. ఈ విధముగా ఒకే కుటుంభమునకు చెందిన 9 మంది జమాఅత్‌లో చేరగా వారి ఫ్యాక్టరిలో వారికి వ్యతిరేకత ఎదురైనది. అమరుడు ప్రభుత్వ క్వాటర్స్‌లోనే నివాసం ఉండేవారు, వ్యతిరేకులు వారి క్వాటర్స్ పై రాళ్ళు రువ్విరి. చివరికి ఫ్యాక్టరి యాజమాన్యం వారిని వారి ఫ్యాక్టరి జిల్లా రావల్ పిండికి బదిలి చేసిరి. అమరుడు చాలా కాలం నుండి వ్యతిరేకతను ఎదుర్కొను చుండిరి. 2015 జనవరిలో ఒకసారి అమరుని గృహమును మరియు అటక్ జమాఅత్ మస్జిద్‌ను తగుల బెట్టుటకు ఒక దుండగుడు ప్రయత్నించగా సేక్యూరిటి వారు సకాలంలో చేరుకోవడం వలన పెద్ద ప్రమాదమే తప్పినది. కాని ఆ ఘటణ జరిగిన రెండో రోజునే అమరుడి క్లినిక్‌ను తగుల బెట్టుటకు మరో దుండగుడు ప్రయత్నించగా అతనిని పట్టు కొని పోలీస్ వారికి అప్పగించిరి.

వీరి ఒక కుమారుడు నవీద్ గారు యు.కేలోనే ఉంటున్నారు, వారు తమ తండ్రి గారి జనాజలో కూడ పాల్గొనలేకపోయిరి. వారు తమ తండ్రి గారిని గూర్చి ఇలా వ్రాసిరి. అమరుడికి ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం ఉండేది. వారు చాలా ధైర్యశాలి, ఇస్లాం, అహ్మదియ్య ప్రచారం చేసేవారు. క్రమం తప్పకుండా 5 పర్యాయములు నమాజ్‌ను సల్పేవారు. ఖుర్ఆన్ పారయణంను అధికంగా చేసేవారు. మమ్ము కూడ నమాజ్ సలుపమని, ఖుర్ఆన్ పారయణం చేయమని ప్రోత్సహించేవారు.

మరల వారి చిన్న కూతురు ఇలా వ్రాసిరి, మా తండ్రి గారు ప్రపంచముపై ధర్మమునకు అధిక ప్రాధాన్యత నిచ్చేవారు. అన్ని రకాల ప్రోత్సాహకాలలో ముందుండేవారు. వారి అమరత్వంనకు వారం రోజుల ముందు జీవితంపై ఎలాంటి నమ్మకం లేదని, సత్కార్యాములు చేయవలెనని పదే పదే గుర్తు చేసేవారు. వారి మరో కుమార్తె ఫస్‌హత్ హమీద్ ఇట్లు వ్రాసిరి, వారిలో గల ఉన్నతమైన లక్షణం ఏమనగా ప్రతి జుమా ప్రసంగమును ఆడియో రికార్డు చేసి తమ మిత్రులకు వాట్సప్ ద్వారా పంపేవారు.

వారి మరో కుమారుడు సయూద్ అహ్మద్‌గారు ఇలా వ్రాసిరి. ఇతరులు వ్రాసిన సులక్షణాలనే వారు వ్రాసిరి. చాలా ఉత్తములు, సత్కార్యములు చేయువారు, దైర్యశీలి, ప్రచారంలో ప్రావీణ్యత గలవారు, మొ॥నవి. పాకిస్థాన్‌లో ప్రచారం చేయడం చాలా కష్టంతో కూడిన పని. మా ప్రైవేట్ సెక్రెటరిలో పనిచేసే వారి బావమరది గౌ॥ జహూర్ అహ్మద్ గారు ఇలా వ్రాసిరి. వారికి అప్పగించిన జమాఅత్ బాధ్యతలన్నియు చాలా అంకిత భావంతో పూర్తి చేసేవారు. జమాఅత్ పనులకే అధిక సమయాన్ని కేటాయించేవారు. అన్ని రకాల చందాలను చెల్లించేవారు. వారి పిల్లలతో కూడ చెల్లింప జేసేవారు. అంతేగాకా ఖిలాఫత్‌తో, జమాఅత్‌తో పటిష్టమైన అనుబంధమును కల్గి యుండ వలెనని వారికి హిత భోదనలు చేసేవారు. హమీద్ గారు స్వయంగా తహజ్జుద్ నమాజ్ సల్పెవారు. సత్కార్యములు చేయువారు, అధికంగా దు:ఆలు చేసేవారు. అల్లాహ్ తాలా వారికి పరలోకంలో ఉన్నత స్థానంను ప్రసాదించు గాకా! వీరి సంతానానికి కూడ వీరి వలే సత్కార్యములు కొనసాగించు బాగ్యమును ప్రసాదించు గాకా! (ఆమీన్)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz